WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 67
మంగళవారం
12.11. 2024



# రణరంగంగా మారిన ప్రజాభిప్రాయ సేకరణ

## కలెక్టర్‌పై తిరగబడ్డ రైతులు

- రాళ్లు విసిరిన ఆందోళనకారులు
- కారు అద్దాలు ధ్వంసం, పలువురికి గాయాలు
- 144 సెక్షన్ విధించిన పోలీస్ శాఖ

**వికారాబాద్, నవంబర్ 11 :** కలెక్టర్ ప్రతిక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో జరిగింది. ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణ కు కలెక్టర్ ప్రతిక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికారులపై గ్రామ-స్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి మిగతా 2 లో

# రైతులను ఇబ్బంది పెడితే ఎస్మా



- వేధించే వారిపై చర్యలు తీసుకోండి
- కొనుగోళ్లు సాఫీగా సాగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- అధికారులను సూచించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్ 11:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. మిగతా 2 లో

# 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు

- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి
- బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా శ్రీధర్
- పర్యాటక శాఖకు స్మితా సబర్వాల్

02

# పోయింది ఆ నలుగురి ఉద్యోగాలే

తెలంగాణ ఏమీ కోల్పోలేదు..

2 లో..

- రైతులకు రుణమాఫీ అమలు చేశాం
- కోటిమంది మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం
- ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత



# సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు హాజరు

02



# పాలమూరు రంగారెడ్డి ఘనత కేసీఆర్‌దే..!

- పన్నెండు లక్షల ఎకరాల కు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టులు..
- ఏడాది కావస్తున్నా కనీసం సమీక్ష చేయని సీఎం రేవంత్
- రేవంత్ అవగాహన రాహిత్యం.. పాలమూరు కు శాపం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

04



# ఈ కార్ రేసింగ్ భయంలో కేటీఆర్

## రక్షణ కోసం ఢిల్లీ పరిగెత్తాడు

బీసీల గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు

మీ హయాంలో బీసీలకు ఒక్క పదవైనా ఇచ్చారా?

కేటీఆర్‌పై పొన్నం ప్రభాకర్ విమర్శలు 03





# చేతకానప్పుడు హామీలు ఎందుకివ్వాలి

- అడ్డగోలు నిర్ణయాలతో రైతులు ఆగం
- ఏడాది పాలనలో ఏం లాభం లేదు
- ఇప్పుడే ఢిల్లీకి వచ్చా.. అప్పుడే వణికి పోతే ఎలా
- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేందుకు కుట్రలు : కేటీఆర్

03

# ఫార్మాసిటీతో వ్యవసాయానికి ఉరి

- పంటలు బాగా పండిన అమ్ముకోలేని స్థితి
- వికారాబాద్ ఘటనపై మండిపడ్డ హరీష్ రావు

03





# 14 నుంచి ఎల్బీ స్టేడియంలో ప్రజా విజయోత్సవాలు

- ఎల్బీ స్టేడియంలో 26 రోజులు ఉత్సవాలు
- 14 వేల మంది విద్యార్థులతో సమావేశం
- ఏర్పాట్లపై సీఎస్ శాంతికుమారి సమీక్ష
- ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశం

03

పాస్‌హోల్డర్లకు ఏసీ బస్సుల్లో

# 10 శాతం రాయితీ

ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రకటన 03





# సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ హాజరు

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

# రణరంగంగా మారిన ప్రజాభిప్రాయ సేకరణ

మొదటి పేజీ తరువాయి

నుంచి వెళ్ళిపోతున్న కలెక్టర్, అధికారుల వాహనాలను వెంబడించి రాళ్లు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలోలగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చే యిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయసేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# 13మంది ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, నవంబర్ 11 :** తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌ను నియమిస్తూనే....దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసులు కార్యదర్శిగా స్మిత సబర్వాల్‌ను నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో స్మిత సబర్వాల్ కొనసాగనున్నారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనిత రామచంద్రన్, రవాణాశాఖ కమిషనర్‌గా కె. సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి. కృష్ణ భాస్కర్ నియమిస్తూనే డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కృష్ణభాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్. కృష్ణ ఆదిత్యలు నియమితులయ్యారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్ 11 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టనున్నారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. అందులోభాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఏఐసీసీ పెద్దలతో ఆయన సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలను ఏఐసీసీ ముఖ్య నేతలకు సీఎం రేవంత్ వివరించనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం రేవంత్ మళ్లీ హస్తినకు పయనం కావడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ టూర్.. రాష్ట్ర పార్టీ నేతల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున బరిలో దిగేందుకు చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ఆయా ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# పోయింది ఆ నలుగురి ఉద్యోగాలే

**హైదరాబాద్, నవంబర్ 11:** తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తా యని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు.గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్‌లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

- మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి
- మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి
- జాతీయ విద్యాదినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 11 :** రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.



# రైతులను ఇబ్బంది పెడితే ఎస్మా

మొదటి పేజీ తరువాయి

రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. కానీ శనివారం నుంచి సీసీఐ ఈ విధానాన్ని ఎత్తేసి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఒక జిల్లాలోని మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా క్రమసంఖ్యను కేటాయిస్తుంది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు. సీసీఐ పత్తి కొనుగోలులో ఇష్టారీతిగా కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను ఇబ్బంది పెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన మార్కెటింగ్ శాఖ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సచివాలయానికి, మార్కెటింగ్ శాఖకు తిరగడానికే సరిపోతున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి కొనుగోలులో రైతుల ఇబ్బందులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. సచివాలయంలో కూర్చొని సమీక్షలు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారమవుతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లి సీసీఐ అధికారులను కలిసి తేమ శాతం సడలింపుపై, కొత్తగా అమలు చేస్తున్న నిబంధనల తొలగింపుపై ఎందుకు విజ్ఞప్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో కీలక పరిణామం

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి నోటీసులు

**హైదరాబాద్,నవంబర్ 11 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు జారీ అయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు అధికారులే జైలుకు వెళ్లగా.. ఇప్పుడు నేతల వంతు వచ్చింది. తాజాగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఈ కేసులో పోలీసు ఉన్నతాధికారులు సమన్లు జారీ చేశారు జూబ్లీహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ నోటీసులు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు జారీ అవడంతో రాజకీయవర్గాల్లో సంచలనం రేకెత్తుతోంది. మొదటిసారిగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకుడికి నోటీసులు జారీ కావడంతో..ఉత్కంఠ నెలకొంది. తదుపరి నోటీసులు అందుకునేది ఎవరా అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రమేయం ఉన్నట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. తన ప్రత్యర్థుల ఫోన్లు ట్యాప్ చేసి నిఘా ఉంచినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే.. ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అవగా.. రాజకీయ నాయకులు కూడా అరెస్ట్ అవుతారంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో.. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి నోటీసులు జారీ చేయడంపై మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటి వరకు అధికారులు.. ఇక నుంచి రాజకీయ నేతల వరుస వచ్చిందనే టాక్ నడుస్తోంది. ఎవరెవరికి ఈ కేసులో ప్రమేయం ఉందోననే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నట్లు పొలిటికల్ బాంబులు ఈ కేసులోనే పేలనున్నాయా? అనే చర్చ నడుస్తోంది.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# ఈ కార్ రేసింగ్ భయంలో కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 11 :** హైదరాబాద్‌లో కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతి కోరామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేం ఎవర్నీ జైల్లో పెడతాం అనడం లేదన్నారు. ఈ కేసు రాగానే.. తన రక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు కేటీఆర్ ఢల్లీ వెళ్లారని మంత్రి అన్నారు. అలా ప్రజల దృష్టిని మరలిస్తున్నారని మండిపడ్డారు. తనపై వస్తున్న ఆరోపణలు, కేసుల నుంచి తప్పించు కునేందుకే భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిల్లీ టూర్‌కి వెళ్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిగా పోలీసుల విచారణకు కేటీఆర్ సహకరించాలన్నారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.' కేంద్ర సహాయం కోసం కలిసి దిల్లీ వెళ్దామంటే.. ప్రతిపక్షాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు మాత్రం కేటీఆర్ దిల్లీకి పరుగెడుతున్నారు. దిల్లీకి వెళ్లి 'అమృత్' పథకంపై ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ చెబుతున్నారు. అమృత్ పథకంలో అవినీతి జరిగితే కేంద్రానికి ఫిర్యాదు చేయవచ్చు. కానీ, మీ మీద జరిగే విచారణను తప్పించు కునేందుకే దిల్లీ వెళ్తున్నట్లు తెలుస్తోంది. విచారణకు సహకరించండి.. మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతాం. ప్రభుత్వ



విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తాం. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే తెలంగాణ రవాణాశాఖ లోగోను విడుదల చేస్తాం అని పొన్నం వెల్లడించారు.

## ఒక్క పదవైనా మీరు బీసీలకు ఇచ్చారా

**రాజన్న సిరిసిల్ల,నవంబర్11 :** బీసీలకు కాంగ్రెస్ ఒక్క హామీని నెరవేర్చలేదంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న సమగ్ర కుటుంబ సర్వే ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వహక పదవి , ప్రతిపక్ష పదవి బీసీ లకు, ఎస్సీలకు ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్‌ఎస్ మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ ఉ ందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు సర్వేపై అక్కడక్కడా అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావద్దని ప్రజలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. వేములవాడ రాజన్నను మంత్రి పొన్నంతో పాటు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు దర్శించుకున్నారు. బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. దీంతో కెటిఆర్ వ్యాఖ్యలపై పొన్నం మండిపడ్డారు.



# 14 నుంచి ఎల్బీ స్టేడియంలో ప్రజా విజయోత్సవాలు

**హైదరాబాద్, నవంబర్ 11 :** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల ఈ నెల 14 వ తేదీన ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్నారు. దాదాపు 14 వేల మంది పాఠశాల విద్యార్థులతో విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో ఈ సంవత్సర కాలంలో విద్యార్థుల కోసం చేసిన గణనీయమైన మార్పులు, డైట్ చార్జీల పెంపు, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటి గ్రేటడ్ స్కూల్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలకు ఉచిత కరెంట్, తదితర ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఎల్.బీ స్టేడియంలో 14 వ తేదీన నిర్వహించే కార్యక్రమ ఏర్పాట్లపై నేడు సాయంత్రం సచివాలయంలో సంబంధిత ఉ న్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, బుర్రా వెంకటేశం, కార్యదర్శి శరత్ తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తయిన సందర్బంగా ఈనెల 14 తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఉత్సవాలలో మొదటి రోజైన 14 న ప్రభుత్వ, గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థుల సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులచే ఓనీటı ంబబıపశి సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, ఈ సంవత్సర కాలంలో విద్యా శాఖలో వచ్చిన గణనీయ మార్పులు, అభివృద్ధిపై ఏ.వీ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. శాఖ పై ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతీ జిల్లా నుండి విద్యార్థులు హాజరవుతారని అన్నారు. ఎల్‌బీ స్టేడియంలో మధ్యాహ్నం నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎండా, వానలకు విద్యార్థులు ఇబ్బంది పడకుండ షామియానాలు, నిరంతర విధ్యుత్ సరఫరా, హాజరయ్యే విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక వేదిక నిర్మాణం తదితర ఏర్పాట్లను చేపట్టాలని పేర్కొన్నారు.

## బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య

**బాసర, నవంబర్ 11 :** నిర్మల్ జిల్లాలోని బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన స్వాతి పీయూసీ సెకండియర్ చదువుతుంది. ఈ క్రమంలో తన హాస్టల్ గదిలోకి వెళ్లిన స్వాతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే స్వాతి ఎందుకు ఆత్మహత్యకు పాల్పడిందన్న విషయం ఇంకా తెలియరాలేదు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చేతకానప్పుడు హామీలు ఎందుకివ్వాలి

అడ్డగోలు నిర్ణయాలతో రైతులు ఆగం అవుతున్నారు

ఏడాది పాలనలో ఏం లాభం లేదు : కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 11 :** ఎన్నికల్లో గెలవాలనే ఉ ద్దేశంతో చేతకాని హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అవి అమలు చేయాలంటే సీఎం రేవంత్‌కు తలపానం తొకకు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేతకానప్పుడు అసలు హామీలు ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట అని ఫైరయ్యారు. దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా అని విమర్శించారు. రేవంత్ ఏడాది ఏలికలో తెలంగాణ రైతుకు గోస తప్ప భరోసా లేదని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎవరేంటో మరోసారి తేలిపోయిందని చెప్పారు. బీఆర్‌ఎస్ నినాదం, విధానం జై కిసాన్ అని, కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ నై కిసానే అని మండిపడ్డారు.

## ఇప్పుడే ఢిల్లీకి వచ్చా.. అప్పడే వణికి పోతే ఎలా

### అమృత్ టెండర్లపై కెటిఆర్ సెటైర్లు

**న్యూఢిల్లీ,నవంబర్11 :** అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు కేటీఆర్ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకోగానే కేటీఆర్ 'ఎక్స్‌లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. 'ఇప్పుడే ఢిల్లీలో అడుగు పెట్టా.. హైదరాబాద్‌లో అప్పుడే వణికిపోతే ఎలా?.. హైదరాబాద్‌లో ప్రకంపనలు కనిపిస్తున్నాయి'. అని కేటీఆర్ పేర్కొన్నారు. మరోవైపు.. కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి కేసులు విత్ డ్రా చేసుకునేందుకు ఢిల్లీ వెళ్ళారా.. మీ తప్పులు మాఫీ చేయించుకునేందుకు బీజేపీ నేతలను కలవడానికి ఢిల్లీ వెళ్లారా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేందుకు కుట్రలు

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేతన్న కడుపు కొడుతున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బతుకమ్మ చీరులతో నేతన్నలకు కేసీఆర్ ఉపాధి కల్పించారని చెప్పారు. ఆ బతుకమ్మ చీరలపై కాంగ్రెసోళ్లకు విపరీతమైన కక్ష అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి నేతన్నల మగ్గాలను మళ్లీ ఆపిందని, వారిని అప్పులపాలు చేసిందన్నారు. వారికి మళ్లీ ఉరితాడునిచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రలా అంటూ గోరటి వెంకన్న పాడిన సాలెల మగ్గం సడుగులిరిగినయ్ అనే పాట కాంగ్రెస్ పాలనలో మళ్లీ యాదికొస్తున్నదని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన

### వికారాబాద్ ఘటనపై కెటిఆర్ ట్వీట్

**న్యూఢిల్లీ,నవంబర్11 :** వికారాబాద్ జిల్లాలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులపై ప్రజలు తిరగబడ్డ ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై రైతులు, మహిళలు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన.. ఏడాదిలోనే ఎదురీదుతున్న పాలన అని పేర్కొన్నారు. ఆంక్షలు పెట్టి.. ప్రజాకాంక్షలను తొక్కేస్తామంటే తెలంగాణ నేల ఊరుకోదు.. తిరగబడుతుంది.. తరిమికొడుతుంది.. తస్మాత్ జాగ్రత్త అని కేటీఆర్ హెచ్చరించారు.ఫార్మా రైతులకు న్యాయం చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పినోళ్లు.. సెక్యూరిటీ లేకుండా నీ సొంత జిల్లా దుద్యాల మండలంకు వచ్చే దమ్ముందా? అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. మీ మోసాలకు అధికారులను ఎందుకు బలిపశువులు చేస్తారు? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జై తెలంగాణ..జై జై తెలంగాణ!! అని కేటీఆర్ తన ట్వీట్ చివర్లో రాసుకొచ్చారు.

# హుటాహుటిన ఢిల్లీకి కేటీఆర్

## టెండర్లపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేయనున్న కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 11 :** ఢిలీకి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, అతని బృందంతో సోమవారం బయలుదేరారు. ఒంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కేటీఆర్ కలవనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో కేంద్రమంత్రికి కేటీఆర్ ఫిర్యాదు చేయనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయని సృజన్ రెడ్డిపై కేటీఆర్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ. 8,888 కోట్ల విలువైన టెండర్లను అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి టెండర్లు ఇచ్చారని బీఆర్‌ఎస్ ఆరోపణలు చేస్తోంది. అమృత్ టెండర్లపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరుతున్నారు. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో అమృత్ పథకం టెండర్లపై విచారణ జరిపి అక్రమాలు వెలికి తీయాలంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, టోచన్ సాహులకు ఆయన శుక్రవారం లేఖ రాశారు. దీనిపై విచారణ చేసి నిజనిజాలు నిగ్గుతేల్చాలని లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడే అవినీతిలో కేంద్రానికీ వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రులకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ట్విటర్ వేదికగా తెలియజేశారు.

# ఫార్మాసిటీతో వ్యవసాయానికి ఉరి

## వికారాబాద్ ఘటనపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, నవంబర్ 11 :** వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపు నిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని అన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు. ÷శివంత్ చేస్తున్న అసమర్ధ పాలనకు ఐఎఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. 'నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.



## పంటలు బాగా పండిన అమ్ముకోలేని స్థితి

రాష్ట్రంలో పంటలను మద్దతు ధరలకు అమ్ముకోలేని స్థితి నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులకు శాపంగా మారిందని హరీశ్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. అకాల వర్షాలతో ఇప్పటికే నష్టపోయిన పత్తి రైతులకు, కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం శాపంగా మారడం శోచనీయమన్నారు. పండించిన పంటను కనీస మద్దతు ధరకు కూడా అమ్ముకోలేని దుస్థితికి తెలంగాణ రైతాంగాన్ని చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, మిల్లుల యాజమాన్యాలు ప్రకటిస్తే సమస్యకు పరిష్కారం చూపే కనీస ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పత్తి రైతులు రోడ్లెక్కి లబోదిబోమంటుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా అని ప్రశ్నించారు. తక్షణమే కొనుగోళ్లు జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అంటూ హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# తిరుమలలో నేడు కైశిక ద్వాదశి

## తిరుమాడ వీధుల్లో ఉగ్రశ్రీనివాసుడు ఊరేగింపు

**తిరుమల, నవంబర్ 11 :** అనంతశయనుడు శ్రీ మహావిష్ణువును కైశిక ద్వాదశి పర్వదినాన మేలుకొల్పుతారు. ఆషాఢ శుద్ధ ఏకాదశిన తిరువేంకటనాథుడు నిద్రకు ఉ పక్రమిస్తాడు. కార్తీక మాసం శుక్ల పక్షమి ద్వాదశిని కైశిక లేక ద్వాదశిగా వ్యవహరిస్తారు. ఈ రోజున స్వామి వారిని మేలుకొల్పుతారు. తిరుమలలోని పంచబేరాల్లో ఒకరైన స్నపన బేరం ఉగ్రశ్రీనివాసుడు ఈ ఒక్కరోజే తిరుమాడ వీధుల్లో భూదేవి, శ్రీదేవి సమేతంగా విహరిస్తారు. ఇందుకోసం తిరుమలలో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఈ కార్యక్రమం జరుగనుంది. సూర్యోదయాని కన్నా ముందే ఈ కార్యక్రమం జరుగుతుంది. 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసుడి ఊరేగింపు సమయంలో సూర్యకిరణాలు విగ్రహం మీద పడగానే పెద్ద అగ్ని ప్రమాదం సంభవించి ంది. అందుకనే ఉగ్ర శ్రీనివాసుడిని సూర్యోదయం కన్నా ముందుగానే ఊరేగిస్తారు. ఈ ఒక్క రోజే ఉగ్ర శ్రీనివాసుడు ఆలయం నుంచి బయటకు వస్తారు. సంగీతంలో కైశిక అను ఒక రాగముంది. భక్తుడు ఆ పరంధాముని ఈ రాగంతో కీర్తించారు కనుకే కైశిక ద్వాదశి అని పిలుస్తారు. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నాడు. మార్గమధ్యంలో బ్రహ్మరాక్షసుడు అడ్డగించాడు. తినేందుకు రాబోగా తాను స్వామివారి సన్నిధిలో గానం చేయడానికి వెళుతున్నానని చెప్పి తిరిగి వస్తానని చెప్పడంతో రాక్షసుడు అంగీకరించాడు. కోనేటిరాయుడి సన్నిధిలో కైశిక రాగంతో సంకీర్తనలను నివేదిస్తాడు. అనంతరం బ్రహ్మరాక్షసుని దగ్గరకు వస్తాడు. రాక్షసుడు ఆశ్చర్యపోయి తన పాపాలకు చింతిస్తాడు. శ్రీరంగనాథుడు రాక్షసుడికి శాప విమోచనం, భక్తుడికి మోక్షం ప్రసాదించారు.స్వామి సన్నిధిలో పరాశరభట్టు కైశిక పురాణాన్ని ఆలపించడం ప్రారంభించారు.

# పాస్‌హోల్డర్లకు ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ

## ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రకటన

**హైదరాబాద్, నవంబర్ 11 :** హైదరాబాద్ లోని మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ దారులకు ఆర్టీసి శుభవార్త తెలిపింది. తమ దగ్గర ఉన్న బస్ పాస్‌తో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ–గరుడ, తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్ లో 10 శాతం రాయితీని టీజీఎస్‌ఆర్టీసీ ప్రకటించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్‌ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ 10 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది. మెట్రో ఎక్స్ ప్రెస్ తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్ పాస్ దారులు ఈ రాయితీని పొందవచ్చు. వచ్చే ఏడాది జనవరి 31 వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉంటుంది. హైదరాబాద్ లో దాదాపు 70 వేల వరకు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాసులున్నాయి. వారిలో ఎక్కువగా వీకెండ్ లో సొంతూళ్లకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే బస్ పాసుదారుల సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్ సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని రాయితీని పొందవచ్చు. జనరల్ బస్ పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం.' అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడమే వారి లక్ష్యం!

కాశ్మీర్‌ను రావణకాష్టంగా రగల్చడమే అక్కడి రాజకీయ పార్టీల లక్ష్యంగా ఉంది. దానిని రగల్చడం ద్వారా చలి మంటలు కాచుకున్న అబ్దుల్లాలు, ముఫ్తీలు ఇప్పుడు 370 రద్దుతో దిక్కుతోచకుండా ఉన్నాయి. పాక్ తీవ్రవాదులకు వత్తాసు పలికేలా రాజకీయ పార్టీల చర్యలు ఉన్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీ కూడా మినహాయింపు కాదు. అడపాదడపా అది చి÷–చు పెడుతూనే ఉంటుంది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకో వాలని ఫరూక్ అబ్దుల్లా అంటారు. అలాగే పాక్‌తో చర్చలు జరపాలని కూడా ఆయన కోరుకుంటాడు. 370 ఆర్టికల్ ఎత్తేయాయలని సిఎం పీఠం అధిష్టించిన చిన్న అబ్దుల్లా పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు కాశ్మీర్ భూతల స్వర్గంగా ఉండాలి. అక్కడి హిందువులు ఊచకోతలకు గురవ్వాలి. మతమార్పిళ్లకు ఆజ్యం పోయాలి. ఇలా దాదాపుగా 70 ఏళ్ల అరాచకం సాగింది. మరోమారు దానినే కొనసాగించాలని ఈ పార్టీలు పట్టుబడుతున్నాయి. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 370 ఆర్టికల్ పునరుద్దరణ కోరుతూ యుద్ధవాతా వరణం సృష్టించారు ఆర్టికల్ 370 పునరుద్ధరించాలంటూ ఇంజనీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తెహాద్ పార్టీ ఏకైక ఎమ్మెల్యే ఖుర్షీద్ షేక్ ప్లకార్డు ప్రదర్శించి తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు పరస్పరం దాడి చేసుకోవడం దారుణం కాక మరోటి కాదు. ఐదేళ్ళక్రితం కేంద్రం తొలగించిన 370, 32 (ఏ)లను తిరిగి పునరుద్దరించాలంటూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. బీజేపీ అడ్డుపడటంతో రచ్చ సాగింది. నేషనల్ కాన్ఫరెన్స్,కాంగ్రెస్ జాతి వ్యతిరేకశక్తులతో, ఉగ్రవాదులతో చేయికలిపారంటూ బిజెపి పార్టీ విమర్శలు చేయడం జరిగింది. నిజానికి ఇక్కడ జరుగుతున్నది ఇదే. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రత్యేక ప్రతిపత్తి అంశం ఘర్షణకూ, గందరగోళానికీ కారణాకి కాంగ్రెస్, నేషనల్ కానఫరెన్స్‌లు బాధ్యత వహించాలి. 370 ఆర్టికల్ ఉంటే ఇష్టారాజ్యంగా ఏలవచ్చన్నది ఈ రెండు పార్టీల వ్యూహం. గత 70 ఏళ్లలో ఇది రుజువయ్యింది. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉగ్రవాద నిర్మూలనకు పాటుపడకుండా ఇప్పుడు తేనెతుట్టెను కదపడం మంచిది కాదు. ఇప్పటికైనా కాశ్మీర్‌లో రాజకీయ అధికారం అనుభవించిన పార్టీలు బుద్ధి



తెచ్చుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గుర్తించాలి. కేంద్రం కూడా పరిణామాలను చూసి జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. కంఠంలో ప్రాణం ఉండగా ప్రత్యేకప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ పునరుద్దరణ జరగదని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆర్టికల్ 370 ముగిసిన చరిత్ర. ఇది పెట్టడం ద్వారా నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పెద్ద తప్పిదమే చేశారు. దానిని సరిదిద్దడం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలు దేశానికి మేలు చేశారు. అందుకే దాని ఊసెత్తడమే దేశద్రోహమని ఖచ్చితంగా బీజేపీ నేతలు, దేశ ప్రజలు ఆగరహిస్తున్నారు. మరోపక్క ప్రత్యేకప్రతిపత్తిని అభ్యర్థించడం ద్వారా ఎన్నికల ప్రచారంలో తాను ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా నేషనల్ కాన్ఫరెన్స్ అడుగులు వేసినట్టూ అయింది. ప్రత్యేకప్రతిపత్తి, ఇతర రాజ్యాంగబద్ధమైన హామీలు కల్పించే విషయంలో కొత్తగా ఎన్నికైన జమ్మూకశ్మీర్ ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు ఆరంభించాలని ఆ తీర్మానం కోరింది. అలనాటి 370 రద్దు నిర్ణయాన్ని తప్పుబట్టకుండా, ఇప్పుడు ఆ సంఖ్యను ప్రస్తావించ కుండా తీర్మానం చేయడం వల్ల ఏ ప్రయోజనమూ లేదని పీడీపీ వాదిస్తోంది. 370 ఆర్టికల్ ద్దు తరవాత ఐదేళ్ళుగా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే దారికి వస్తున్నాయి. అయితే దీనిని వమ్ము చేయాలని పాక్ ప్రేరేపిత తీవ్రవాదులు యత్నిస్తూనే ఉన్నారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పక్కన పెట్టి అక్కడ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ఉగ్రవాదులను ఏరివేసే చర్యలకు దిగడం మంచిది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపర్చడం ద్వారా నెహ్రూ అక్కడ అగ్గి రాశారు. ఆక్రమిత కాశ్మీర్ గురించి మాట్లాడకుండా 370 గురించి మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. కేంద్రంలో రెండవ తడవ 2019లో బిజెపి అధికారంలోకి రాగానే ఏకపక్షంగా 370 ఆర్టికల్‌ను, అందుకనుగుణమైన 35–ఎను తొలగించింది. ఒక రాష్ట్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. దీంతో దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఇది ప్రజల ఆకాంక్ష అన్నది విపక్ష పార్టీలు గుర్తించాలి. 370 ఆర్టికల్ ద్వారా జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కోరుకోవడంలో అర్థం లేదు. అసలు ప్రత్యేక హోదాలన్న డిమాండ్లు లేకుండా చేయాలి. 370 ఆర్టికల్ రద్దు చేశాక నెలల పర్యంతం భద్రతా బలగాల పహారాలో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. అయినా పక్కలో బల్లెంలా పాక్ తన కుయుక్తులను ఆపడం లేదు. దీనిని నిలదీయాల్సిన కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు అది పక్కన పెట్టి పాత 370 కోసం డిమాండ్ చేయడం కేవలం రాజకీయ లబ్ది కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్లుగా తిరుగులేని అధికారం అనుభవించిన కాశ్మీర్ పార్టీలు,కాంగ్రెస్‌లు తమ విద్వేష రాజకీయాలను కొనసాగిస్తోంది. జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ ద్వారా అక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. అలాగే ప్రత్యేక హోదాను కాశ్మీర్‌కే కాకుండా దేశంలోని ఏ ఇతర రాష్ట్రాలకు ఆమోదించరాదు. ఇది దేశ ఐక్యతను దెబ్బతీస్తుంది. రాజ్యాంగంపై వారికి నమ్మకం కలిగించడం, ఈ దేశ పౌరులమన్న విశ్వాసం పెంపొందించడం ద్వారా కాశ్మీరీలు రాజకీయ పార్టీల కుయుక్తులకు దూరంగా ఉండాలి. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం. దీనిని ఎవరూ కాదనలేరు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా రాబట్టాలి. ఇప్పుడు అందుకోసం పోరాడాలి. అపపుడే పాక్ కుయుక్తులను కట్టిపెట్టలం.

# అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్న పాలకులు



**ధాన్యం పండించినా కొనుగోళ్లు అంతంతమాత్రమే**

**ఏటా చిత్తవుతున్న వరి, పత్తి, సోయా రైతులు**

**హైదరాబాద్, నవంబర్ 11 :** ఆరుగాలం క ష్టపడి కష్టనష్టాలకోర్చి పంట పండిస్తే చివరిలో అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏదైనా పంటలు అమ్ముకోవడం దుర్లభంగా మారుతోంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలంటూ ఊదరగొట్టారు. మిల్లర్లకు మద్దతుగానే నిలిచారు. ఇప్పుడు అదే పరిస్తితి ఉంది. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. వరి కావచ్చు, పత్తి, సోయా, కంది ఇలా ఏ పంటయినా రైతులు చిత్తవ్వాల్సిందే. వానాకాలంలో పంటలు బాగా పండి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఈసారి చేసిన అప్పులైనా తీరుతాయని అనుకుంటున్న రైతులకు ఆశాభంగమే ఎదురవుతోంది. ఓ పక్క పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షాలు దెబ్బతీస్తుం టే..మరోపక్క మిల్లర్లు సిండికేట్‌గా మారి మద్దతు ధరకు మంగళం పాడుతున్నారు. మద్దతు ధరతో పాటు ఐదువందల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం అంటున్నా రైతుకు మద్దతు దక్కడం లేదు. వరికోతలు ప్రారంభమైన తొలినాళ్ళలో సన్నరకం వడ్లు క్వింటా రూ.2500 నుండి రూ.2600 వరకు ధర పలికింది. కోతలు ముమ్మరంగా జరుగుతుండటం.. వందల ట్రాక్టర్లలో ధాన్యం మిల్లులకు వస్తుండటంతో మిల్లర్లు ఒక్కసారిగా ధరను తగ్గించేశారు. నల్లగొండ జిల్లా,మిర్యాలగూడ ప్రాంతంలోని మిల్లర్లు అంతా సిండికేట్‌గా మారి మిల్లులకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ మద్దతు ధరను తుంగలో తొక్కుతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వ అధికారులు, మంత్రులు చర్యలకు దిగలేదు. మంత్రులు మాటలతోనే కాలం వెళ్లబుచ్చు తున్నారు. సన్నరకం వడ్లు మిల్లులకు ఇబ్బడిముబ్బడిగా వస్తుండటాన్ని ఆసరాగా తీసుకున్న మిల్లర్లు ధరను పడేశారు. ఇప్పుడు క్వింటా ధర కేవలం రూ.2100 నుండి రూ.2200 రూ పాయల వరకే పలుకుతోంది. అన్నదాతలు తప్పనిసరి స్థి తుల్లో వచ్చినకాడికి చాలు అన్నట్లుగా అమ్ముకుంటున్నారు. కానీ మిల్లర్లు అంతా ఒక్కటై అసలు కొనుగోళ్ళే నిలిపివేశారు. దీంతో వందల ట్రాక్టర్లు మిల్లుల ముందు బారులు తీరాయి. మిర్యాలగూడ మిల్లుల వద్ద ట్రాక్టర్లను రోడ్లపై పెట్టి ధర్నా చేశారు. నార్కట్‌పల్లి టు అద్దంకి.. మిర్యాలగూడ టు హుజూర్‌నగర్ రహదారిపై గంటపాటు రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించడంతో పాటు మద్దతు ధర పెట్టాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు అక్కడకు చేరుకొని రైతన్నలకు నచ్చచెప్పి రాస్తారోకో విరమింపజేశారు. అనంతరం మిల్లుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించడంతోధర్నాను విరమించారు. నిజానికి ప్రభుత్వంలో ఎవరు ఉన్నా పక్కాగా ధాన్యం కొనుగోళ్లు సాగడం లేదు. తేమ శాతం 17లోపు ఉండాలనే నిబంధన పెట్టింది. సన్నధాన్యం కోసింది కోసినట్లుగానే పచ్చివడ్లు వస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో వాటిని కొనుగోలు చేయడంలేదు. దీంతో అన్నదాతలు కొంతరేటు తక్కువైనా మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు ఏఒక్క సెంటర్‌లో కూడా సన్నధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు. కానీ అధికారులు ట్రక్‌షీట్లు మాయచేసి కొనుగోలు చేసినట్లుగా బోనస్ కొట్టేసే ప్రమాదం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇకమరోవైపు పత్తి రైతులదీ ఇదే దారి. మద్దతు ధరలు దక్కడం లేదు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు. ఈ విధం గా నల్గొండ జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులు ఉండగా కేవలం 7 మిల్లుల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. దీంతో మిగిలిన మిల్లుల పరిధిలోని రైతులు ఈ ఏడు మిల్లులకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తద్వారా రైతులపై రవాణా భారం పడుతున్నది. ఈ కొత్త విధానాన్ని ఎత్తేయాలని జిన్నింగ్ మిల్లులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పత్తి కొనుగోలు భారం నుంచి తప్పించుకొనేందుకే సీసీఐ ఉన్నతాధికారులు ఇలాంటి కుట్రలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు నష్టపోయినా పర్వాలేదు.. ప్రభుత్వానికి నష్టం రావొద్దనే విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# కష్టాల్లో ఉన్న ఏపీని గట్టెక్కించడమే జనసేన లక్ష్యం

- విపత్కర పరిస్థితుల్లో అంతా తనతో కలసి నడిచారు
- పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైకాపా కార్పోరేటర్లు



**అమరావతి, నవంబర్ 11 :** కష్టాల్లో ఉన్న ఏపీని గట్టెక్కించడమే జనసేన లక్ష్యమని డిప్యూటి సిఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ఏ మాత్రం హోప్ లేని పరిస్థితుల్లో తాను జనసేన పార్టీని స్థాపించానన్నారు. ప్రజల కోసమే పని చేయాలనే సంకల్పంతో తాను ముందుకు అడుగులు వేసినట్లు తెలిపారు. ఆ క్రమంలో 2009 నుంచి పి. హరిప్రసాద్ తనతోనే కలిసి అడుగులు వేశారన్నారు. అలాగే పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం రాష్ట్రానికి మేలు చేయాలనే సంకల్పంతో పని చేశారని వివరించారు. రాష్ట్రంలో విపత్కర పరిస్థితుల్లో సైతం తామంతా కలిసి ముందుకు నడిచామని ఆయన వివరించారు. ఆ క్రమంలో కష్టాల కొలిమిలో నడుస్తూనే రాష్ట్రానికి అండగా ఉండాలనే సంకల్పం తాము తీసుకున్నామని పేర్కొన్నారు. ఈక్రమంలో విజయవాడలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. నగరానికి చెందిన పలువురు వైసీపీ కార్పొరేటర్లు.. సోమవారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో కార్పొరేటర్లు.. ఉమ్మడి శెట్టి రాధిక, అట్లూరి ఆదిలక్ష్మి, మరుపిళ్ల రాజేష్, మహదేవ్ అప్పాజీతోపాటు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు జనసేన కండువా కప్పుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తే.. బీడు భూమి తప్ప ఇక్కడ ఏమీ లేదన్నారు. అయితే 2016లో పార్టీ సమావేశం ఏర్పాటు చేస్తే.. మీడియా సైతం త్వరగా ఇక్కడకు వచ్చే వారు కాదన్నారు. జనసేన పార్టీ నిర్మాణానికి దాదాపు దశాబ్ద కాలం పట్టిందని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం జనసేనకు బలమైన స్థానిక నాయకత్వం ఉందని ధీమా వ్యక్తం చేశారు. మీరంతా నేడు పార్టీలోకి రావడం శుభపరిణామమని తెలిపారు. ప్రజల కోసం మనమంతా కలిసి పని చేద్దామని పార్టీలో కొత్తగా చేరిన శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ మద్దతుతో.. సీఎం చంద్రబాబు నిర్దేశకత్వంలో అందరం కలిసి అడుగులు వేద్దామని వారికి సూచించారు. ఈ రోజు అసెంబ్లీలో కలెక్టివ్ బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. రూ. లక్షా 31 వేల కోట్ల అప్పులతో బడ్జెట్ ప్రవేశ పెట్టామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు సుధీర్ఘ అనుభవానికి జనసేన పార్టీ బలమైన పోరాట శక్తిని ఇచ్చిందన్నారు. దేశంలో బీజేపీకి ఉన్న శక్తి సామర్థ్యాలు రాష్ట్రాభివృద్ధికి బలంగా మారాయని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.



# పాలమూరు రంగారెడ్డి ఘనత కేసీఆర్‌దే..!

- పన్నెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టులు..
- ఏడాది కావస్తున్నా కనీసం సమీక్ష చేయని సీఎం రేవంత్
- రేవంత్ అవగాహన రాహిత్యం.. పాలమూరు కు శాపం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి :** పాలమూరు జిల్లా పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పాలనపై చేసిన విమర్శలను సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. కేసీఆర్ పాలమూరు జిల్లాను నిర్లక్ష్యం చేశారనడం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అనేక అడ్డంకులను తొలగించి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పనులు పూర్తి చేసిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేవలం రూ.200 కోట్ల అవసరం ఉందని, అయితే సీఎం రేవంత్ రెడ్డి ఆ నిధులను కేటాయించే తీరిక లేకుండా పాలనలో గడుపుతున్నారని విమర్శించారు. అంతేకాక, 339 రోజులు అధికారంలో ఉన్నా పాలమూరు ప్రాజెక్టులపై కనీస సమీక్ష చేయలేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, గత పాలనలో కేసీఆర్ పాలమూరు జిల్లాకు 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టారని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు సాగునీరు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రతి గ్రామం, ప్రతి తండాకు రహదారులు, చెక్ డ్యాంలు, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారని వివరించారు. సీఎం రేవంత్ 11 నెలల పాలనలో చేసిన దిద్దుబాటు చర్యలు ఏమీ లేవని, ఆ మాత్రం ప్రతిపాదనలు కూడా అమలు చేయడం కష్టంగా మారిందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయానికి తగిన జవాబు చెప్పే రోజులు దరిచేరాయని అన్నారు.

### ప్రాంతాభివృద్ధిపై కేసీఆర్ పాలన ఆధిక్యత

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, చురుకైన పథకాల ద్వారా గ్రామాల అభివృద్ధి చెక్ డ్యాంలు, విద్యాసంస్థల స్థాపన, తాగునీటి సరఫరా కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అడ్డంకులను అధిగమించి పాలమూరు జిల్లా అభివృద్ధి సాధించడంలో కేసీఆర్ దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేశారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# అవాంతరాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం జగిత్యాల పట్టణంలో హౌసింగ్ బోర్డ్ , రవీంద్రనాథ్ ఠాగూర్ ,కాలని లో సారంగాపూర్ మండలంలోని లక్మిదేవిపల్లి , రాయికల్ మండలములోని ఆలూరు గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో జిల్లా కలెక్టర్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే ప్రశ్నపత్రాన్ని వివరాలను నమోదు చేశారు . అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఆర్డీవో మధు సూదన్, డిఆర్ డి.ఓ రఘు వరుణ్,తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్, సారంగాపూర్ మండలంలోని పెంబట్ల, రంగపేట్ గ్రామం, రాయికల్ మండల తాట్లవాయి,జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామాలలో పాటు చలిగల్ ఏఎంసీ మార్కెటింగ్ సెంటర్ ని సోమవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు. కేంద్రం ఏ విధంగా నడుస్తుందని ఏ.ఇ. ఓ ని అడిగి తెలుసుకున్నారు. ధాన్యము కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూము వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. తూము చేస్తున్న ధాన్యము బస్తాలను స్వయంగా పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో,జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, ఎమ్మార్వో, డిఆర్డిఓ, రఘు వరుణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని ఆర్డీవోకు వినతి

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** నియోజక పరిధిలోని అర్హులైన రైతులందరికీ రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు ఆర్డీవో భన్సి లాల్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ.... పెంట్లవెల్లి సింగిల్ విండో సొసైటీలోని అరులైన రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదన్నారు. రైతులందరికీ న్యాయం చేకూరాలని డిమాండ్ చేస్తు కొల్లాపూర్ ఆర్‌డీవో భన్సి లాల్ కు లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. పెంట్లవెల్లి సొసైటీ లో దాదాపు 500 మంది రైతులు రుణాలు తీసుకున్నారు. కానీ ఒక్క రైతు రుణం కూడా మాఫీ కాలేదని రైతుల రుణాలను మాఫీ చేసే విధంగా చొరవ తీసుకోవాలని వారు ఆర్‌డీవోను కోరారు. లేని పక్షంలో రైతులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నిరక్ష్యరాసులలను అక్షరాస్యులుగా తీర్చిదిచ్చేందుకు

# సమన్వయంతో పని చేయాలి

● నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** నిరక్షరాస్యతను తగ్గించడంతోపాటు ఆధునిక సాంకేతిక అక్షరాస్యత దిశగా ప్రజలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక రూపొందించిన 'న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం' (ఎన్ఐఎల్పీ-ఉల్లాస్) కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమ అమలు పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో 27,174 మంది నిరక్షరాస్యులను మొదటి దశలో గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో 10870 మంది పురుషులు 16304 మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారని, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో చదువురాని వారికి కనీస విద్యాబుద్ధులు నేర్పించడం, మారుతున్న కాలానికనుగుణంగా మార్పులు తీసుకురావాలన్నది ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా అధికారులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చదువు చెప్పేందుకు వాలంటీర్ల ఎంపిక, తదితర వాటిపై ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి చదివే పిల్లలు వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి అక్షరాలు నేర్పేలా ప్రోత్సహిస్తారని, మాధ్యమిక, డిగ్రీ, పీజీ విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు, తదితరులు నిరక్షరాస్యులకు విద్య నేర్పించేలా నియమించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సాయంత్రం వేళ, ఆదివారాలు, సెలవుల రోజుల్లో గ్రామాల్లో, వార్డుల పరిధిలోని గ్రామపంచాయతీ, రైతువేదిక, అంగన్వాడీ కేంద్రాలు, యువజన, వివిధ సంఘ భవనాలు, పాఠశాలలు తదితర చోట్లలో బోధిస్తారని,వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారని, ప్రభుత్వమే అవసరమైన పాఠ్య, రాత పుస్తకాలు, పెన్నులు తదితర సామగ్రిని సరఫరా చేయనుందని తెలిపారు.

నిర్వహణను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వాలంటీర్లు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా ప్రశంసా ధ్రువ పత్రాలను అందజేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పదో తరగతి పరీక్ష రుసుమును నిర్ణీత గడువులోగా చెల్లింపులు జరపాలి : గోవిందరాజులు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** పదో తరగతి పరీక్ష రుసుం చెల్లింపు తేదీలను తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వెల్లడించిన వివరాల ప్రకారం, పరీక్షల రుసుము చెల్లింపుల వి ష ౕ య ౕ ం ం ల ో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 18 వరకు చెల్లించుకునేందుకు గడువు ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ తర్వాత రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారని, రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించుకోవచ్చని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రకాల ఎ ా ం ౕ శ ా ల ల ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో చదువుతున్న 10వ విద్యార్థులకు ఆయా తేదీలను తెలియపరచి, అపరాధ రుసుము లేకుండా ఈనెల 18వ తేదీలోగా పరీక్షల రుసుము చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయాలని, వెంటనే పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు పరిచి, జిల్లా పరీక్షల విభాగానికి అందజేయాలని డిఇఓ గోవిందరాజులు తెలిపారు.



# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవము

**వారధి న్యూస్: ఆత్మకూరు :** ఆత్మకూర్ పట్టణం లో జాతీయ విద్య దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణం లోని గాంధీ చౌరస్తాలో నేడు జాతీయ విద్య దినోత్సవసందర్భంగా స్వతంత్ర సమరయోధుడు తొలిభారత విద్య శాఖ మంత్రి భారతరత్న గ్రహీత మౌలానా అబుల్ కాలం అజాద్ గారి 136వ జయంతి నాడు ఆత్మకూరు పట్టణ ముఖ్య నాయకులు మరియు మైనారిటీ నాయకులు అజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించుతూ వారి ఆశయాలను కొనసాగిస్తాము అంటూ నినాదాలు పలికారు, ఈ సందర్భంగా రహ్మతుల్లా గారు మాట్లాడుతూ అజాద్ జీవితాన్ని మానానిజాజీవటంలో స్పూర్తి దాయకంగా తీసుకోవాలని తెలిపారు,



%చీూఖ×% ప్రెసిడెంట్ జుభైర్ మాట్లాడుతూ విద్య సమస్థలో ఎన్నో ఎనలేని సేవలు మరియు యూనివర్సిటీ ని భారత దేశానికి పరిచయం చేసారు అని తెలిపారు, అదేవిదంగా యువ నాయకులు సాయి రాఘవ మాట్లాడుతూ ఎస్సయ్ రైటింగ్ మరియు విద్యార్థులకు పోటీప్రాపంచానికి పరిచయం చేసారుని అని తెలిపారు, వేడుకల్లో భాగంగా గడ్డం శ్రీవాసలు, పరమేష్, శబ్బర్ ఖలీం, ఇమ్రాన్, తులసిరాజ్, ఉస్మాన్, ఫెరోజ్, జావీద్, నవీద్, జమాల్ తదితరులు పాల్గున్నారు.

# వైభవంగా పాలెం శ్రీవేంకటేశ్వర స్వామీ కళ్యాణోత్సవం

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** బిజీనపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలివేలు మంగా సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం దశమి సదర్భంగాశ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు వేద మంత్రోచరణాల మధ్య స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు వేద యుక్తంగా నిర్వహించారు. భక్తులకు స్వామివారి తలంబ్రాలు పంపిణీ చేశారు. వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ అర్చకులు జయంత్, చక్రపాణి, శుక్లా, ఆలయ కార్య ని ం ౕ వ ఎ ౕ ా ణ ా ది, క ా రి సి. హెచ్. రంగారావు, ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్ బాబయ్య



భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన జాతీయ విద్య దినోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య పాల్గొని , మాట్లాడుతూ.... మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశరన్నారు. ఆయన జయంతి ఉత్సవాలను మైనారిటీ గురుకుల పాఠశాలల్లో నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. అబుల్ కలం ఆజాద్ గారు విద్య శాఖలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశ అభ్యుదయానికి కృషి చేశారని ఆమె తెలిపారు. వైస్ చైర్ పర్సన్ మైముదా బేగం, 13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్ , పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భారతీయ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలి

- ధర్మ జాగరణ సమితి విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** అత్యంత పురాతనమైన, సనాతన ధర్మాన్ని మనమే కాపాడుకోవాలని ధర్మ జాగరణ సమితి విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న అన్నారు. జగిత్యాల ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో హిందూసమాజాన్ని జాగృతం చేసేందుకు రథయాత్రను చేపట్టారు. రాయికల్ గుడి కోట దేవాలయం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర మండలంలోని వివిధ గ్రామాలను తిరుగుతూ సోమవారం మధ్యాహ్నం జగిత్యాల కు చేరుకుంది. ఈ సందర్భంగా రథ యాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. జగిత్యాల టవర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న మాట్లాడుతూ వందల సంవత్సరాలు గా మన దేశాన్ని విదేశీయులు పాలించడం వల్ల మన ధర్మాన్ని, మన సంస్కృతిని కోల్పోయామని తెలిపారు. ధర్మానికి హాని కలిగించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దేవాలయాల ఆధారంగా ధర్మజాగరణ జరగాలని దీని కోసం ప్రతి హిందువు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని విభాగ్ ప్రముఖ్ వేముల సంతోష్, లక్ష్మి నరసయ్య స్వామి, చుక్క ప్రకాష్, సిద్ధం మహేష్, ముద్దం గంగారెడ్డి, రంజిత్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## దురువాసనతో విద్యార్థుల అవస్థలు

- పట్టించుకొని అధికార యంత్రాంగం

**వారధి న్యూస్, చార్మినార్ :** ఓల్డ్ సిటీ హైదరాబాద్ లోని చింతల్ మెట్ సులేమాన్ నగర్ కాలనీ లో ఉర్దూ మీడియమ్ ప్రభుత్వం పాఠశాల ప్రక్కనే ప్రజలు వ్యర్థ పదార్థాలు వేయడం వలన విద్యార్థులు తమ క్లాస్ రూములకి వచ్చిన తక్షణమే ముక్కుకు చేతులు అడ్డం పట్టుకుని కూర్చుంటున్నారు. ఉపాధ్యాయులు విధార్థుల క్లాస్ రూము లోకి వెళ్లకుండా బయటికి విద్యార్థులకు పిలిపించుకొని పాఠాలు చెప్పే పరిస్థితి ఉన్నది. ఈ దురువాసన తట్టుకోలేక చాలా మంది విద్యార్థులు విషజారాలతో ఇంటిదగ్గర ఉంటున్న పరిస్థితి ఏర్పడినది. తల్లిదండ్రులు ఎన్నోసార్ల డీ ఇ ఓ కి ఫిర్యాదు ఇచ్చిన లాభం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వేంటేనే స్పందించి పాఠశాల ప్రహడి గోడ కట్టి, పాఠశాల చుట్టూ ప్రక్కల వ్యర్థ పదార్థాలు వెయ్యనీయకుండా జాగ్రత్త తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## నిరుపేదలకు ఉచితంగా
# కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

- ఆరోగ్యశ్రీ సేవలు ప్రజల హక్కుగా భావించాలి...
- ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్ మండలం102 మందికి రూ. 48. 21 లక్షల చెక్కులు,సారంగాపూర్, బీర్ పూర్ మండలాలకు చెందిన 104 మందికి రు. 57.18 లక్షలు మొత్తం రు. 1కోటి 5 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు జీవన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలను పొందడం ప్రజలు హక్కుగా భావించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు విద్యా, వైద్య ఉచితంగా అందించడం ప్రభుత్వ బాధ్యత గా భావించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగు పర్చడంతోపాటు,ఆరోగ్య శ్రీ తో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవలను రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలు పెంచారని, ప్రజలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సేవలు పొందాలని, అలాగే ప్రజలు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వినియోగించుకోవడం హక్కుగా భావించాలన్నారు. ఆరోగ్య శ్రీ లో లేని వైద్య సేవలకు నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు,ఆర్థిక భరోసా కల్పించేందుకు సీ.ఎం సహాయ నిధి తోడ్పడుతుందని చెప్పారు. ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్నానని, ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. సీ ఎం సహాయ నిది చెక్కులు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు పేరున పలుకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మసర్ధి రమేష్, జితేందర్ యాదవ్, కొంద్ర రామచంద్రారెడ్డి, గోపు రాజిరెడ్డి,యెన్నం మధుకర్ రెడ్డి,సి.ఎం సహాయ నిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## ఆలయ భూమిని కాపాడాలంటు తహసీల్దార్ కు వినతిపత్రం

**వారధి న్యూస్, పెబ్బేరు:** పెబ్బేరు వేణుగోపాలస్వామి ఆలయ భూమిని కాపాడాలంటూ వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ పెబ్బేరు లోని శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి భూమి 30.19 ఎకరాలను ఆలయ పూజారి అక్రమంగా తన పేరుపై మార్చుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను ఆపివేసి ఆలయ భూమి ఆలయానికి చెందినట్లు చేయాలని అన్నారు. ఆలయభూమి లో దాదాపు 40 సంవత్సరాల నుండి పెబ్బేరు సంత జరుగుచున్నది. సంత ద్వారా కొన్ని వేల కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. కనుక ఆలయ భూమి ఇతరుల పేరు మీద బదలాయించకుండా క్రయ, విక్రయాలు జరగకుండా ఆలయ భూమికి ఆలయానికి చేందే విధంగా కృషి చేయాలని వారు తహసిల్దార్ ను కోరారు. ఆలయ భూమిని కాపాడుకోవడానికి ఆలయ భూమి పర్యవేక్షణ సమితి పెబ్బేరు ప్రజలు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వారు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంతటికైనా తెగించి భూమిని కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆలయ భూమి ఆక్రమించే ప్రయత్నాలు మానుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజల వైపు ఉండాలని వారు రియల్ టార్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పొగాకు వాడకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో :** బిజినపల్లి మండల కేంద్రంలోని ఆర్. టి. సి బస్టాండ్ లో జిల్లావైద్యఆరోగ్యశాఖ ఆదేశానుసారం కళాజాత బృందంచే పొగాకువాడకం, వాటి ఉత్పత్తుల వినియోగం పై కలిగే దుష్పరిణామాలుపై సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ పొగాకు నివారణ కార్యక్రమం భాగంగా యువత పలువురు జర్దా,పాన్ మసాలా, గుట్కా,కొకైను పొగత్రాగడం,డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల ఆర్థిక, శారీరక ,ఆరోగ్య పరమైన నష్టాలను, ప్రాణాపాయ పరిస్థితులను, సమాజంలో చిన్న చూపుకు గురి కావడం లాంటి నష్టాలు జరగడమే కాక దేశానికి కూడా యువతలో కలిగే ఈ పరిణామాల వల్ల దేశ అభివృద్ధి కూడా కుంటూ పడుతుందని కళాజాత బృందంచే ప్రదర్శనలో తెలియజేశారని బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి పి .రమేష్ కుమార్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్ తామర, అశోక్, గంగ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు కళాజాత బృంద సభ్యులు శివ, గ్రామస్తులు, ప్రయాణికులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- ప్రజావాణికి 51 ఫిర్యాదులు,
- జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 51 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోయిన ఫోన్ అప్పగింత

**వారధి న్యూస్ , ఆత్మకూరు:** మూలమల్ల గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ తండ్రి కృపదానం గత నెల 19 న మూలమల్ల గ్రామం నుండి తన యొక్క ఆటో లో ఆత్మకూరు కు వస్తుండగా మార్గమధ్యలో తన యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా సోమవారం ఆత్మకూరు పోలీసులు సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ నీ మూలమల్ల గ్రామం లో ట్రేస్ చేసి సోమవారం అతనికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగిలించిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేయవలసిందిగా ఎస్సై నరేందర్ కోరారు.




## సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం: ఏఐవైఎఫ్

**వారధి న్యూస్, ఆత్మకూర్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వనపర్తి జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి ఎం డి కుతుబ్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సమస్యలపై ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి పలు వార్డుల్లో తిరిగి సమస్యలపై కాలనీవాసులతో చర్చించారు. మునిసిపాలిటీలో సిసి రోడ్లు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. డ్రైనేజీల అవసరం ఉన్న మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో డ్రైనేజీల సమస్యలు మరుగున పడేశారని ఆరోపించారు. ఇప్పటికైనా వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మించాలని అలాగే సమస్యలని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు అందించిన అధికారులు స్పందించిన పాపాన పోలేదని ఆరోపించారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శేఖర్ యూనస్ శీను సమీర్ రాము పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
FEATURES ముచ్చట

# ఏపీ వార్షిక బడ్జెట్ @₹2,94,427.25 కోట్లు

**రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్లు**
**రెవెన్యూ లోటు 34,743.38 కోట్లుగా అంచనా**

- ద్రవ్యలోటు 68,742.65 కోట్ల రూపాయలు
- వ్యవసాయం, విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట
- పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేటాయింపు
- గత ప్రభుత్వ విధానాలతో కుదేలయిన ఆర్థికరంగం
- తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి,నవంబర్11(ఆర్ఎన్ఎ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు. రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా కట్టారు. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేయించడం ద్వారా ఆయా రంగాలకు పెద్దపీట వేశారు. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. . 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ, 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు. గత మేలో ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఓటాన్ అకౌంట్‌తో నడిపిస్తూ వచ్చారు. తాజాగా పూర్తిసథాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలో నే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాఖల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు,వ్యవసాయం, అనుబంధ రంగాలు -రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు, మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు, మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు, ఉన్నత విద్య - రూ.2,326 కోట్లు ఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు,పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు, పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు, గృహ నిర్మాణం - రూ.4,012 కోట్లు, జలవనరులు - రూ.16,705 కోట్లు,పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు,ఇంధన రంగం - రూ.8,207 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు, పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు. పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు, పోలీసు శాఖ- రూ. 8,495 కోట్లు కేటాయించారు. ఇకపోతే లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిపడిందని ఆర్థికమంత్రి వివరించారు. ప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం, పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడం,రేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్ళింపు వంటివన్నీ ఆర్థికరంగాన్ని కుదేలు చేశాయని అన్నారు. పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదల చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిధుల మళ్ళింపు, ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, వివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలు, ప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు కావడం,ఇంధన రంగ విధ్వంసం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు వంటివన్నీ దెబ్బతీసాయని అన్నారు.



## చంద్రబాబు పెద్ద మాయగాడు

### ట్విటర్ వేదికగా పలు విమర్శలు సంధించిన వైఎస్ జగన్

**అమరావతి, నవంబర్ 11 :** చంద్రబాబు ఎన్ని వేషాలైనా వేస్తాడు.. మాయచేస్తాడు.. మభ్యపెడతాడు.. ఇది ఆయన నైజాం.. అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ట్విటర్ వేదికగా విమర్శించారు. తాజాగా విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీ-ప్లేన్ ద్వారా చేసిన పర్యటన ఇలాంటిదే. సెల్‌ఫోన్, కంప్యూటర్లు కూడా తానే కనిపెట్టానని రెండు దశాబ్దాలుగా కబుర్లు చెప్తున్న చంద్రబాబు, ఇప్పుడు సీ-ప్లేన్ మీద కూడా కహానీలు మొదలెట్టేశారు. దేశంలోనే తొలిసారి అన్నట్టు, మరెక్కడా లేనట్టు, సీ-ప్లేన్ నడిపితే చాలు రాష్ట్రాభివృద్ధి జరిగిపోయినట్టు బిల్డప్ ఇస్తున్నారు. చంద్రబాబు బిల్డప్, ఎల్లోమీడియా డప్పాలు చూస్తుంటే పిట్టలదొర డైలాగులు గుర్తుకు వస్తున్నాయి. ఓవైపు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రజల సంపదగా నిర్మిస్తూ సృష్టించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేటీకరిస్తూ, స్కాంలు చేస్తూ తన మనుషులకు తెగనమ్ముతూ, మరోవైపు దీనిమీద ప్రజల్లో చర్చ జరగకూడదనే సీ-ప్లేన్‌తో అభివృద్ధి ఏదో జరిగి పోయినట్లు పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు అని జగన్ వ్యాఖ్యానించారు. ప్లేన్ ఇప్పటిది కాదు. దాదాపు 114 ఏళ్ల క్రితమే 1910లో నడిచింది. మన దేశంలో కేరళలో 2013లో మొదలయ్యి తర్వాత నిలిపేశారు. గుజరాత్‌లో 2020లో సర్వీసులు నడవటం మొదలుపెట్టినా అవి కూడా పలుమార్లు నిలిచిపోయాయి. ప్రతిరాష్ట్రంలోనూ అనేక రిజర్వాయర్లు, డ్యాంలు ఉన్నాయి. మరి ఎందుకు ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి ప్రయోగాలు కొనసాగడం లేదు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. సీప్లేన్ ఆపరేషన్స్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యలు, ప్రయాణికుల భద్రతాపరమైన అంశాలతోపాటు నిర్వహణా భారం దీనికి ప్రధాన కారణాలని అనేక మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. ఇలాంటి 14 మంది ప్రయాణికుల సీ-ప్లేన్ సర్వీసులను అభివృద్ధికి ఒక ప్రమాణంగా చంద్రబాబు గొప్పగా చెప్పుకోవడం, దాన్ని ఎల్లోమీడియా కీర్తించడం, పరస్పరం డప్పాలు కొట్టుకోవడం కాదా? అని జగన్ నిలదీశారు. సంపద సృష్టించడమంటే ప్రభుత్వ రంగంలో పోర్టులు నిర్మించి తద్వారా అభివృద్ధిచేసి ప్రభుత్వానికి ఆదాయం కల్పించడం, ప్రభుత్వరంగంలో మెడికల్ కాలేజీలు కట్టి ప్రజలకు అందుబాటులోకి ఉచితంగా నాణ్యమైన, అత్యాధునిక వైద్యాన్ని అందించడం లాంటి కార్యక్రమాలు చంద్రబాబూ? సీ-ప్లేన్‌మీద పబ్లిసిటీ స్టంట్లు కావ అని జగన్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు రూ.8,480 కోట్లతో ప్రభుత్వ రంగంలో, మారుమూల ప్రాంతాల్లో అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెస్తూ, తద్వారా మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రిని తీసుకొస్తూ, కొత్తగా 17 మెడికల్ కాలేజీలు కట్టడం సంపద సృష్టి అవుతుందా? లేక వాటిని ప్రైవేటీకరిస్తూ మీ మనుషులకు స్కామ్‌లు చేస్తూ అమ్మాలనుకోవడం సంపద సృష్టి అవుతుందా? అని జగన్ ప్రశ్నించారు.

## వ్యవసాయానికి సీఎం చంద్రబాబు పెద్దపీట

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబర్ 11 :** స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తూ దూసుకెళ్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతు కుటుంబాల్లో సంతోషం నింపాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి చెప్పారు. అందుకు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అచ్చెన్న తెలిపారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రి అచ్చెన్న ప్రసగించారు. ముందుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అందులో భాగంగా రూ.43,402.33 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. "ప్రముఖ కవి గుర్రం జాషువా రైతు గురించి రాసిన పద్యంతో వ్యవసాయ బడ్జెట్ ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నా. రైతుల పరిస్థితి మారాలని, రైతే రాజు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిస్తున్నారు. ఆరుగాలం ఇంటిల్లిపాదీ శ్రమించి ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నకు మనసా, వాచా, కర్మనా శిరస్సు వంచి పాదాభివందనం తెలియజేస్తున్నా. అంధకారం అనే అగాధంలో పడిపోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపించేందుకు దార్శనీకత కలిగిన నాయకుడు కావాలనే ప్రజలు చంద్రబాబును గెలిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముక లాంటిది. ఏపీలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై 62 శాతం మంది ప్రజలు ఆధారపడ్డారు. గత ఐదేళ్లపాటు భూసార పరీక్షలను వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. భూసార పరీక్షా పత్రాల జారీ, పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాలు చేపట్టాం. వ్యవసాయంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన, శిక్షణ కల్పిస్తున్నాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశాం. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు బాగా కురిసి పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ సాయం పెంచాం. ఆ రైతులకు నెల రోజుల్లోనే నగదు చెల్లించేందుకు కంటి మీద కునుకు లేకుండా పని చేశాం" అని తెలిపారు.

## జగన్ తీరు అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం

- ప్రజలు ఓట్లేసింది.. ఇంట్లో కూర్చోవటానికా..?
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



**విజయవాడ, నవంబర్ 11 :** మాజీ మంత్రి తీరు చూస్తుంటే అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనంగా ఉందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లుంది వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరు అంటూ సెటైర్ విసిరారు. అసెంబ్లీ మీద అలగడానికో.. మైకు ఇస్తేనే పోతానని మారం చేయడానికో కాదు ప్రజలు ఓట్లేసిం ది.. ఇంట్లో కూర్చొని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది అని అన్నా రు. "మీ స్వయం కృతాపరాధం మిమ్మల్ని ప్రతిపక్ష హోదాకి దూరం చేస్తే... ఆ హోదా ఇస్తేనే అసె ంబ్లీలో అడుగుపెడతా అనడం మీ అవివేకానికి, అజ్ఞా నానికి నిదర్శనం. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాల యం. ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం" అని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని విమర్శించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేద న్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలు గుతోందన్నారు. మహిళలపై దాడులు ఆగడం లేదని... ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని వ్యాఖ్యలు చేశా రు. బెల్టు షాపుల దందాను అరికట్టలేదని... ఐదు నెలలైనా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదన్నారు. రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం వైసీపీకి ప్రజలు ఇస్తే... ప్రతిపక్షం ఇస్తేనే వస్తాం అనడం సిగ్గు చేటన్నా రు. ప్రతిపక్షం లేకుంటే సభలోనే ప్రజాపక్షం అవ్వాలన్న ఇంగితం కూడా లేకపోవడం బాధాకరమన్నారు.

## శివనామస్మరణతో శ్రీశైల మహాక్షేత్రం

**అమరావతి, నవంబర్ 11 :** శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాస శోభను సంతరించుకున్న శ్రీశైల మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. వం-సగా వారాంతపు సెలవులు కలిసి రావడంతో కుటుంబసమేతంగా క్షేత్రానికి చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించుకుని. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంగాధర మండపం, ఉత్తర మాడవీధి వద్ద దీపాలు వెలిగించుకొని పూజలు చేసుకొన్నారు. అనంతరం భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు బారులుదీరుతూ ఉచిత దర్శనానికి రెండు గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి గంట సమయం పడుతున్నట్లు పీఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ మాడవీధిలో సాయత్రం కళాకారులు చేసిన సంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. శని, ఆదివారాల్లో క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో బస చేసేందుకు సదుపాయాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవస్థాన వసతి గృహాలతో పాటు నిత్యాన్నదాన సత్రాల్లో అద్దె గదులు, డార్మెటరీలు లభించక పోవడంతో ఉద్యానవనాలు, ఫుట్‌పాత్‌లపై నిద్రించడం కష్టంగా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక పర్వ దినాల్లో సామాన్య భక్తులు కూడ బస చేసేందుకు వీలుగా ప్రత్యేక వసతి సదు-పాయాలను కల్పించాలని యాత్రికులు కోరుతున్నారు.



www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
Public Voice స్పందన

# ఎన్నదగిన వార్తా చదువరి ఏడిద గోపాలరావు


ఏడిద గోపాలరావు. అలనాటి రేడియో శ్రోతలకు సుపరిచితమైన పేరు. నేడు ఆకాశవాణి ప్రపంచము లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. భారత ప్రభుత్వ సమాచార , ప్రసార మంత్రిత్వశాఖ అధ్వర్యములో పని చేస్తుంది. రేడియో వార్తలు నిబద్ధతకు, విశ్వసనీయతకు తొలినాళ్ళ నుండి పేరు పొందాయి. సమాచార వ్యవస్థ పటిష్ఠంగా లేని రోజుల్లో రేడియో వార్తల కోసం జనం ఆసక్తిగా ఎదిరి చూసే వారు. ఒకప్పుడు రేడియో మాత్రమే ఒక సమాచార సాధనంగా ఉన్న పాతకాలపు మరచి పోలేని రోజులలో, ప్రజలకు వార్తలు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ ప్రజలలో ఒకరిగా, అందరికీ ఆత్మీయులుగా వార్తా చదువరులు తమ తమ శైలులలో సుస్థిర స్థానం సంపాయించు కొన్నారు. ఆకాశవాణిలో వార్తా చదువరులుగా, ఎంతగానో ప్రాచుర్యం పొందిన వారిలో న్యూస్ రీడర్సుది ప్రథమ స్థానం. ఆ విధంగా తెలుగులో ఇటు ప్రాంతీయ కేంద్రాలైన విజయవాడ, హైద్రాబాదు నుండి వచ్చే ప్రాంతీయ వార్తలు, అటు హస్తిన నుండి వచ్చే జాతీయ వార్తలు ప్రజలకు కావలిసిన విశేషాలను నిర్ణీత సమయ సారిణి ప్రకారం తెలియ చెప్పేవి. ఆ రోజుల్లో ఢిల్లీ నుంచి తెలుగు వార్తలు చదివే ఒక్కొక్కరిదీ ఒక్కొక్క బాణీ. ఎవరి స్టైల్ వారిదే. ప్రముఖ సినీ నటుడు కొంగర జగ్గయ్య, కపిల, కాశీపతి, శ్రీ వాత్సవ, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, పన్యాల రంగనాధరావు, వనమాలి ప్రసాద్, జోళిపాళ మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, తిరుమలశెట్టి ?శ్రీరాములు, అద్దంకి మన్నార్, వావిలాల రాజ్యలక్ష్మి, దుగ్గిరాల పూర్ణయ్య, ఏడిద గోపాలరావు వార్తలు చదవడంతో తెలుగువారి హృదయాలకు సన్నిహితులయ్యారు. ఇలా ఎందరో మహానుభావులు. ఎవరికి ఎవరు తీసిపోరు. వార్తలు మధ్య నుంచి విన్నా చదువు తున్నది పలానా అని చెప్ప గలిగేలా తమదయిన తరహాలో వార్తలు చదివే వాళ్ళు. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో తెలుగు న్యూస్ రీడర్‌గా, సేవలందించిన తెలుగు రేడియో శ్రోతలకు చిర పరిచయస్థులు ఏడిద గోపాల రావు. “ఆకాశవాణి.. వార్తలు చదువుతున్నది ఏడిద గోపాల రావు అంటూ తెలుగు శ్రోతలకు వార్తలు వినిపించిన చిరపరిచిత స్వరం ఆయనది. విభాగ అధిపతి దుగ్గిరాల పూర్ణయ్య తో పాటు, మామిళ్లపల్లి రాజ్యలక్ష్మీ, జోలిపాళ్యం మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, అద్దంకి మన్నార్ తదితరులు ఏడిద గోపాల రావు సహచరులు. ఏడిద గోపాలరావు రంగస్థల నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు, అందరితోను కలుపుగోలుగా మాట్లాడే వ్యక్తిత్వం సంతరించుకున్న స్నేహశీలి. గోపాలరావులు బాల్యం నుంచే పుట్టుకతోనే కళలు, నాటకాల పట్ల ఆసక్తితో మెండుగా ఉండేది. నాటకమే శ్వాసగా, ధ్యాసగా ఆయన నటజీవితం, తుది శ్వాస వరకు అవిరామంగా కొనసాగింది. వాళ్ళ నాన్నగారు ఏడిద సత్తిరాజుగారు ఉ ద్యోగ రీత్యా విజయనగరంలో వున్నప్పుడు, చిన్నప్పుడే ‘రాఘవ



సాటకోత్సవాల’లో నిష్ణాతులయిన నటీనటులు ప్రదర్శించిన నాటకాలు చూసి స్ఫూర్తి పొందాడు. ఆ నాటకాల వల్ల తను కూడా నటించాలని, కళామతల్లికి సేవ చేయాలనే దృఢ నిశ్చయానికి వచ్చాడు. నాటకాల విషయంలో ఆయన తొలి గురువు అన్నయ్య సినీ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు, రెండవ గురువు తెలుగు నాటకానికి ఊపిరి పోసిన పద్మభూషణ్ ఎ. ఆర్.కృష్ణ. మూడవ గురువు అనేక మంది నటులను తీర్చిదిద్దిన కె. వెంకటేశ్వరరావు. ఆ తర్వాత కాకినాడలో వాళ్ళ అన్నయ్య ప్రారంభించిన ‘రాఘవ కళాసమితి’లో సభ్యుడిగా చేరి, అనేక నాటకాల్లో చేరి వైవిధ్యభరితమయిన పాత్రలు పోషించాడు. “ఇన్ స్పెక్టర్ జనరల్” “కప్పలు’, ‘నాటకం’, ‘పంజరం’ మొదలయిన నాటకాల్లో పాల్గొని దర్శకత్వపు మెళకువలు నేర్చుకున్నాడు. హైదారాబాద్ లో ఉద్యోగం చేస్తూనే, ఎ. ఆర్.కృష్ణ ఆధ్వర్యంలో నట విద్యాలయంలో థియేటర్ ఆర్ట్స్ లో డిప్లమా కోసం చేరి నాటకానికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకుని తోటి విద్యార్థులతో అధ్యాపకుల సాయంతో అనేక నాటకాల్లో పాల్గొన్నాడు. ణఅజూ(శీశీఎ%ఖ% అఅ ్ణ్షవ%ఖ%తీవ %అూ%త్‌రె జవత్‌ఔటఅష%ఖ%వ తీసుకున్నాడు. అయితే ఆకాశవాణిలో న్యూస్ రీడర్ గా ఎన్నిక కావడం అతని జీవితంలో ఊహించని మలుపు. ఢిల్లీలో ఎంతోమంది ప్రముఖులతో పరిచయం ఏర్పడిరది. అప్పటి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియన్ నీలం సంజీవ రెడ్డి అభిమానాన్ని కూడా చూరగొన్న ఘనత గోపాల రావుది. అలాగే తెలుగు వాళ్ళెవరయినా రాజధాని వస్తే వాళ్ళకి నిస్వార్థంగా అతిధి మర్యాదలు చేసేవాడు. ఢిల్లీలో నాటకాలు ప్రదర్శించి తెలుగు ప్రేక్షకులికి దగ్గరయ్యాడు. చినజీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఢిల్లీ కేంద్రానికి గోపాలరావు కొంత కాలం బాధ్యుడిగానూ వ్యవహరించాడు. ఆకాశవాణిలో వార్తలు బాగా చదవడం వల్ల, అతని శక్తి, సామర్థ్యాలు గుర్తించి అతన్ని ఆకాశవాణి మాస్కోకి డిప్యుటేషన్ మీద బదిలి చేసారు. అక్కడ కూడా తెలుగు కార్యక్రమాలు అనేకం నిర్వహించి మంచి పేరు సంపాదించాడు. అతను సోషలిస్టు రష్యాలోని మాస్కో రేడియోలోనూ నాలుగేళ్లు పనిచేశాడు. 12 గంటలపాటు నిర్విరామంగా ఆల్ ఇండియా రేడియోలో వార్తలు చదివి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల కెక్కాడు. రేడియో వాఖ్యాతగా పదవీ విరమణ పొందిన తరువాత హైదరా బాదులో స్థిర పడ్డాడు. పదవీ విరమణ అనంతరం “సరస నవరస” అనే సాంస్కృతిక సంస్థను నెలకొల్పి వైవిధ్య భరితమైన కార్యక్రమా లను నిర్వహించాడు. 1998లో జాతీయ నాటకోత్సవాలు నిర్వహించి ఎనలేని కీర్తిని సంపాదించాడు. అతనికి గాంధీ పాత్ర వెయ్యాలనే కోరిక వుండేది. ప్రఖ్యాత నాటక రచయిత డా. డి. విజయ భాస్కర్ కు తన కోరికని తెలిపి, తన కోసం ఒక నాటిక రాయమని కోరాడు. విజయభాస్కర్ “బాపు చెప్పిన మాట” అనే నాటికను రాసివ్వగా, అందులో గోపాల రావు గాంధీ పాత్ర పోషించి తన చిరకాల కోరిక నెరవేర్చు కున్నాడు. 50 ప్రదర్శన లిచ్చారు. ఈ నాటిక ప్రదర్శనల ద్వారా “రంగస్థల గాంధీ” గా పేరు స్థిరపడి పోయింది. నటుడిగా, దర్శకుడిగా, రచయి తగా, సేవా తత్పరుడిగా, తన సహజమయిన గంభీరకంఠంతో శ్రోతల అభిమానాన్ని పొందిన వార్తా చదువరిగా, ఆనాటి శ్రోతల ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న ఏడిద గోపాల రావు తన 83 యేళ్ళ వయసులో 2020 నవంబర్ 12 న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# న్యూమోనియా పట్ల అవగాహన ఏది?


ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ రోజు ప్రధానంగా ప్రజలకు న్యూమోనియా అనే తీవ్రమైన వ్యాధి గురించి అవగాహన పెంచడం, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం, దీని నిరోధానికి, చికిత్సకు సంబంధించిన సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా జరుపు కుంటారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, గ్లోబల్ కోలిషన్ అగైన్స్ట్ చైల్డ్ న్యూమోనియా వంటి అనేక అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తాయి. ఈ దినోత్సవం వల్ల ప్రజలు న్యూమోనియాను తీవ్రమైన వ్యాధిగా గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రోత్సహిస్తారు. న్యూమోనియా ఒక తీవ్రమైన శ్వాసకోశ రుగ్మత. ఇది వైరస్, బ్యాక్టీరియా లేదా ఫంగస్ వంటి సూక్ష్మక్రిముల ద్వారా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా ఊపిరితిత్తుల లోని వాయు కుహరాలను (అల్వియోలి) ద్రవంతో నింపడం వల్ల శరీరానికి అవసరమైన ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది, దీని ప్రభావం తీవ్రమై ప్రాణాంతకంగా మారవచ్చు. న్యూమోనియా ప్రపంచ వ్యాప్తంగా అన్ని వయస్సుల వారిని ప్రభావితం చేయగలదు, అయితే ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు మరియు అణు రోగులు ఎక్కువగా ఈ వ్యాధికి గురవుతున్నారు. న్యూమోనియాతో ప్రతి సంవత్సరం లక్షల మంది చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చిన్నారుల్లో మరణాలకు న్యూమోనియా ప్రధాన కారణంగా మారింది. పేదరికం, తక్కువ రోగ నిరోధక శక్తి మరియు ఆరోగ్య సేవలు సరిగ్గా అందుబాటులో లేకపోవడం ఈ వ్యాధి వ్యాప్తిని మరింతగా పెంచుతాయి. న్యూమోనియాను పలు లక్షణాల ద్వారా గుర్తించ వచ్చు. ఉబ్బసం - ఊపిరి



తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, దగ్గు - కొన్నిసార్లు ముక్కులో లేదా నోటిలో నుండి మాడిన లేదా చిక్కటి ద్రవం రావడం. అధిక జ్వరం - శరీర ఉష్ణోగ్రత పెరగడం, శరీరంలో వాపు - ముఖ్యంగా ముఖం లేదా చేతులు, కాళ్లలో వాపు ఏర్పడటం, అలసట - శరీరం నిస్సత్తువగా అనిపించడం. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాంఛనీయంగా వైద్యుని సలహా తీసుకోవడం అవసరం. ముఖ్యంగా చిన్నారుల, వృద్ధుల విషయంలో వెంటనే వైద్య సలహా పొందడం కీలకం. న్యూమోనియాను నివారించేందుకు పలు చర్యలు తీసుకోవచ్చు. టీకాలు - న్యూమోనియాను నిరోధించేందుకు బహుళరకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో రీజప (ప్నెనియోకాకల్ కన్జ్యుగేట్ వ్యాక్సిన్), నఅప వ్యాక్సిన్ వంటి టీకాలు ముఖ్యమైనవి. పిల్లలకు, వృద్ధులకు ఈ టీకాలు తప్పనిసరిగా అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చు. స్వచ్ఛత పాటించడం - మంచి పరిశుభ్రత పాటించడం ద్వారా న్యూమోనియాను నిరోధించవచ్చు. చేతులు కడుక్కోవడం, తక్కువగా రక్షణ కలిగిన స్థలాల్లో బయటకు వెళ్ళకపోవడం వంటి చర్యలు తీసుకోవాలి. సక్రమమైన పోషకాహారం - శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంపొందుతుంది, ఇది శరీరానికి న్యూమోనియాను ఎదుర్కోవడంలో తోడ్పడుతుంది. మందులు - వ్యాధి తీవ్రతను బట్టి డాక్టర్ సూచించిన యాంటీబయాటిక్స్ లేదా యాంటీ వైరల్ మందులను వాడటం అవసరం. ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం ఉద్దేశ్యం ప్రజలకు ఈ వ్యాధి తీవ్రత, నిరోధకత మరియు చికిత్సా మార్గాలపై అవగాహన కల్పించడం. ఈ సందర్భంగా వివిధ శిక్షణా కార్యక్రమాలు, టీకాల పై అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలలో జాగ్రత్తలు తీసుకునే అలవాటు పెంచడం జరిగింది. ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం సందర్భంగా, న్యూమోనియాను వ్యాపించకుండా నిరోధించడానికి మన సమాజం, ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు కలిసి పని చేయడం అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ న్యూమోనియా గురించిన పూర్తి అవగాహన కలిగి ఉండి ఈ వ్యాధిని ముందుగా నిరోధించేందుకు, చికిత్సా పద్ధతులు పొందేందుకు శ్రద్ధ తీసుకోవాలి.

## అసమాన ప్రతిభాశాలి

# వెంకట సుబ్బన్న



కడప వెంకటసుబ్బన్న. తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభాశాలి. అవధాన ప్రక్రియలో అందె వేసిన చేయి. సహస్రాధిక అవధాన కార్యక్రమ నిర్వహణా దురందరులు. అవధానాలు మాత్రమే కాక, పురాణ ప్రబంధా లను అలవోకగా రచించిన సవ్యసాచి. సి.వి. సుబ్బన్న.(కడప వెంకట సుబ్బన్న) అద్భుతమైన ప్రతిభ, అనన్య సామాన్యమైన వ్యుత్పత్తి, అసాధారణమైన అభ్యాసం కలిగిన శతావధాని. వర్ణన, సమస్యా పూరణం, వ్యస్తాక్షరి, న్యస్తాక్షరి, నిషేధాక్షరి మొదలైనా ఏ అంశాన్నయినా అలవోకగా నిర్వహించగలిగిన సరస్వతీ పుత్రుడు. వెయ్యికి పైగా అవధానాలు నిర్వహించిన ఘనత ఆయనదే. సుబ్బన్న కడప జిల్లా ప్రొద్దుటూరు లో నవంబరు 12 , 1929 న కడప రంగమ్మ చెన్నప్ప దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ప్రొద్దుటూరులో, సెకండరీ విద్య అనీబిసెంట్ మునిసిపల్ హైస్కూలులో, ఇంటర్మీడియట్ మదనపల్లి అనీబిసెంట్ కళాశాలలో జరిగింది. తరువాత డిగ్రీ, ఎం.ఎ. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి పూర్తి చేశారు. కె.సుబ్బ రామప్ప పర్యవేక్షణలో “అవధాన విద్య” అనే విషయంపై పరిశోధనచేసి మైసూరు విశ్వ విద్యాలయం నుండి 1981లో పి.హెచ్.డి పట్టాను పొందారు. అదే సంవత్సరం అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేటుతో ఆయనను సత్కరించారు. ఆంధ్ర దేశాన్ని అవధానాలతో ఉర్రూతలూపి, పద్యాన్ని పశువుల కాపరి దాకా తీసుకుపోయిన తిరుపతి వేంకట కవులు గ్రంథాలు రచించి తమ పద్యా విద్యా ప్రతిభను ప్రదర్శించినట్లే, సి.వి. సుబ్బన్న శతావధాని కూడా శతానేక అవధానాలు చేసి పదికి పైగా పద్య గ్రంథాలు రచించారు. సుబ్బన్న అనేక ప్రాంతాల్లో చేసిన అవధానాల్ని క్రోడీకరించి మూడు సంపుటాలుగా ముద్రించారు. ఆమూడిరటిని కలిపి శతావధాన ప్రబంధం త్రిపుటిః పేరుతో బృహద్గ్రంధాన్ని ప్రచురించారు. శ్రీ భద్రాచల రామదాస ప్రబంధం, దివ్య లోచన ప్రబంధం (ధనుర్దాసు) భోజ కువింద చరిత్రము, గోపవధూ కైవల్యము, త్రివేణి, దుర్భిక్షము, పల్లె పదాలు, కళావాహిని, తీయని త్రోవ, నైవేద్యము, అష్టావక్రుడు, పురందర దాసు, కుంతి, చెంచులక్ష్మి (నాటకం), శ్రీ వీరాంజనేయ శతకం, శ్రీకృష్ణ శతకం, శ్రీ రామలింగేశ్వర శతకం, శ్రీ వేంకటేశ్వర శతకం అనే గ్రంథాల్ని రచించి ప్రచురించారు. అవధాన విద్యను గూర్చి ఆయన రచించిన సిద్ధాంత గ్రంథాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు ముద్రించారు. ‘శ్రీ వ్యాసవిలాస ప్రబంధము’ను సి.వి.సుబ్బన్న 2004లో మొదటి ముద్రణగా వెలువరించారు. తర్వాతి సంవత్సరమే ఇది రెండవ ముద్రణకు నోచుకొని, అశేష ప్రజాదరణ పొందింది. అష్టాదశ పురాణాల రచనయే గాకుండా పంచమ వేదమైన భారత రచనకు నడుం బిగించి, మహావిష్ణువు అవతారమైన వ్యాసుని జీవిత పూర్వాపరాలను ప్రబంధంగా రచించడం ద్వారా ప్రతిభ తేట తెల్ల మయింది. శ్రీ వ్యాస విలాస ప్రబంధము’లో ఏడు ఆశ్వాసాలలో... ప్రతి ఆశ్వాసం లోనూ కథను సక్రమంగా నడిపించటానికి, ఆయా సన్ని వేశాలకు ప్రత్యేక శీర్షికలుంచటం, అరుంధతీ పాణి గ్రహణంతో ప్రథమాశ్వాసం ప్రారంభమై, తర్వాత పరాశర జననం, వసురాజు, శుక్తిమతి మత్స్యగంధి వృత్తాంతాలు, సద్యోగర్భంలో వ్యాసుడు మత్స్యగంధికి పరాశరునికి జన్మించటం, శంతనుడు గాంగేయుని భీష్మ ప్రతిజ్ఞ తదితర అంశాలను మూలాన్ని విభేదించకుండా రాయడం అద్భుత రచనా సృష్టికి, సామర్థ్యానికి తార్కాణం. 2007లో ప్రథమ ముద్రణగా వెలువరించిన ప్రబంధం ‘భద్రాచల శ్రీరామదాస ప్రబంధము’, భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన కంచెర్ల గోపన్న జీవిత చరిత్రను, ఆనాటి చారిత్రక విశేషాలను పద్య ప్రబంధంగా సుబ్బన్న రచించారు. సంస్కృత సమాస భూయిష్టంగా పద్యాన్ని ఎలా కూర్చారో, తేట తెలుగు పదాలతో పద్యాన్ని అలాగే భావం, విషయం, పటుత్వం తగ్గకుండా జేయగలిగిన గొప్ప ప్రతిభాశాలి సుబ్బన్న. మొదటి అవధానం ప్రొద్దుటూరులో 1950వ సంవత్సరంలో శివరాత్రి పర్వదినం నాడు చేశారు. చివరి అవధానం 1997లో ఫిబ్రవరి 25వ తేదీన పేరాలలో చేశారు.

# వేద భారతావనిలో ప్రముఖుడు



శ్లో-వందేహం మంగళాత్మానం భాస్వంతం వేద విగ్రహమ్, యాజ్ఞవల్క్యం ముని శ్రేష్ఠం జిష్ణుం హరి హర ప్రభుమ్, శ్లో- జితేంద్రియం జితక్రోధం సదా ధ్యాన పరాయణమ్, ఆనందనిలయం వందే యోగానంద మనీశ్వరమ్, శ్లో- ఏవం ద్వాదశ నామాని త్రికాలే యః పఠే న్నరఃబీ యోగీశ్వర ప్రసాదేన విద్యావాన్ ధనవాన్ భవేత్...యాజ్ఞవల్క్య మహర్షి ప్రాచీన వేద భారతావనిలో ప్రముఖుడు. ఉపనిషత్తుల్లో ముఖ్యంగా కనిపించే యాజ్ఞ వల్క్యుడు శతపథ బ్రాహ్మణం (బృహదారణ్య కోపనిషత్తు సహా), యాజ్ఞవల్క్య సంహిత, యాజ్ఞవల్క్య స్మృతి రచించాడు. పూర్వం కురుపాంచాల దేశంలో గంగానదీ తీరాన చమత్కార పురం అనే నగరంలో ఉండే యజ్ఞవల్క్యుడు అనే మహర్షి, ఆయన భార్య సునందలకు జన్మించినవాడే యాజ్ఞ వల్క్యుడు. యాజ్ఞవల్క్యుడు భాష్కలుడి దగ్గర రుగ్వేదాన్ని, జైమిని మహర్షి దగ్గర సామవేదాన్ని, అరుణి దగ్గర అధర్వణ వేదాన్ని నేర్చుకున్నాడు. వైశంపాయన మహర్షి దగ్గర యజుర్వేదాన్ని నేర్చుకున్నాడు. అయితే యాజ్ఞవల్క్యుడికి అహంకారం, విద్యామదం లాంటివి కలిగాయి. ఆ విషయాన్ని గురువు గ్రహించాడు. యాజ్ఞవల్క్యుడిలో నానాటికీ విద్యామదం అధికం అయింది. అది ఆత్మాభిమానమని యాజ్ఞవల్క్యుడు అనుకున్నాడు. ఓ రోజున వైశంపాయనుడు తన మేనల్లుడు అధర్మమార్గంలో సంచరిస్తున్నాడని తెలుసుకొని కోపం పట్టలేక కాలితో అతడిని తన్నాడు. బ్రాహ్మణుడిని కాలితో తన్నటం బ్రహ్మహత్యతో సమానమని ధర్మశాస్త్రాలు చెప్పిన విషయాన్ని వైశంపాయనుడు కోపం చల్లారిన తర్వాత గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇక ఆ పాపాన్ని ఎవరు పోగొడతారా అని మదన పడసాగాడు. ఆ విషయాన్ని గమనించిన యాజ్ఞవల్క్యుడు గురువు దగ్గరగా వెళ్ళి ఆ పాపాన్ని పోగొట్టడం తనవల్ల తప్ప మరెవరివల్లా కాదని గర్వంగా అన్నాడు. తనపాపం పోవటం అటుంచి అంతటి కష్టకాలంలోను శిష్యుడు అంత గర్వంగా మాట్లాడటం గురువుకు కోపం తెప్పించింది. ఇక తాను ఎలాంటి విద్యలు అతడికి నేర్పబోనని, అప్పటిదాకా నేర్పిన వాటి నన్నింటినీ కక్కి (ఏవీ గుర్తుంచు కోకుండా మరిచిపోయి) వెళ్ళిపొమ్మని అన్నాడు. గురు ద్రోహానికి అదే తగిన శిక్ష అని అన్నాడు. అయితే అప్పటికి యాజ్ఞవల్క్యుడు తాను ఆత్మాభిమానం పేరున గర్వభావాన్ని కలిగివున్నానని తెలుసు కొన్నాడు. క్షమించమని గురువును వేడుకొన్నా లాభం లేకపోయింది. అయితే తనవంతు బాధ్యతగా యాజ్ఞవల్క్యుడు తన తపోబలంతో గురువుకు సంక్రమించిన బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టి తాను నేర్చుకొన్న వేదాలను అక్కడే రక్తరూపంలో కక్కి వెళ్ళి పోయాడు. అయితే ఎంతో విచిత్రంగా యాజ్ఞవల్క్యుడు విసర్జించినదాన్ని కొన్ని తిత్తిరి పక్షులు గ్రహించి, అవి తిరిగి ఆ వేదసారాన్ని పలికిన పలుకులే తైత్తిరీయోపనిషత్తుగా ప్రసిద్ధికెక్కాయి. గురువు దగ్గర నేర్చుకున్నదంతా అక్కడే వదిలివేసిన యాజ్ఞ వల్క్యుడు ఆత్మస్థైర్యంతో సూర్య భగవానుడిని ఆరాధించి ఆయన కరుణకు పాత్రుడై శుక్ల యజు ర్వేదాన్ని నేర్చుకున్నాడు. తర్వాత సరస్వతీదేవిని ఉపాసించి సమస్త విద్యలూ అభ్యసించాడు. ఉత్తమోత్తమ విద్యాధిపతిగా యాజ్ఞవల్క్యుడు పేరుతెచ్చు కున్నాడు. కణ్వుడు లాంటి ఉత్తమ శిష్యులు ఆయనదగ్గర శిక్షణ పొందాడు. ఒకసారి జనకుడు యాగం చేస్తూ మహర్షులందరినీ ఆహ్వానించాడు. యాజ్ఞవల్క్యుడికి ఆహ్వానం వెళ్ళింది. అలా మహర్షు లందరూ రాగానే జనకుడు మీలో ఎవరు గొప్ప విద్యా వంతులైతే వారొచ్చి ఇక్కడున్న ధనరాశులను తీసుకు వెళ్ళవచ్చు అని అన్నాడు. రుషు లంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకొని తామందుకు అర్హులం కామను కొంటూ ఊరకనే కూర్చున్నారు. యాజ్ఞవల్క్యుడు మాత్రం లేచి తన శిష్యులను పిలిచి ఆ ధనరాశులను తన ఇంటికి తీసుకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు. యాజ్ఞవల్క్యుడి ధైర్యాన్ని చూసిన తర్వాత అతడితో శాస్త్ర విషయాల్లో పోటీకి దిగి యాజ్ఞ వల్క్యుడిని అనర్హుడిగా నిరూ పించేందుకు చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో జనకుడు ఆ రుషిని గొప్పగా పూజించి సత్కరించాడు. జనకునికి ఆయన అనేక ఆధ్యాత్మిక విషయాలను వివరించి చెప్పాడు. ఓ రోజున విశ్వావసుడు అనే గంధర్వుడు యాజ్ఞవల్క్యుడి వద్దకు వచ్చి, తత్వాన్ని ఉ పదేశించమని కోరి ఎంతో నేర్చుకొని యాజ్ఞవల్క్యు డంతటి గొప్పవాడు మరొకడు లేడని ఆ మహర్షికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి వెళ్ళి పోయాడు. అనంతరకాలంలో ఆ రుషి గృహస్థాశ్రమాన్ని స్వీకరించాడు. ఆ రోజుల్లో కతుడు అనే ఒక రుషి ఉ ండేవాడు. ఆయనకు కాత్యాయని అనే పేరున్న కూతురుండేది. ఆమెను యాజ్ఞవల్క్యుడి కిచ్చి పెళ్ళిచేశారు పెద్దలు. అయితే మిత్రుడు అనే పేరున్న ఒక బ్రాహ్మణుడి కుమార్తె, పండితురాలైన గార్గి అనే ఆమె శిష్యురాలు అయిన మైత్రేయి యాజ్ఞవల్క్యుడిని వివాహ మాడాలని పట్టుబట్టింది. అప్పటికే అతడికి కాత్యాయనితో వివాహం కావటంతో పెద్దలకు ఏంచేయాలో అర్థంకాలేదు. గార్గి ఈ సమస్యకు సమాధానాన్ని వెతికింది. మైత్రేయిని కాత్యాయనికి పరిచయంచేసి ఆ ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేలా చేసింది. కాత్యాయని, మైత్రేయి ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అప్పుడు గార్గి అసలు విషయాన్ని కాత్యాయనికి చెప్పింది. కాత్యాయని కూడా మైత్రేయి కోరికను మన్నించి యాజ్ఞ వల్క్యుడితో వివాహాన్ని జరిపించింది. అలా యాజ్ఞ వల్క్యుడికి ఇద్దరు భార్యల య్యారు. రుషులంతా యాజ్ఞ వల్క్యుడి లోని విద్యా వైభవాన్ని, యోగ ప్రాభవాన్ని గుర్తించి మాఘశుద్ధ పూర్ణిమ నాడు యోగీంద్ర పట్టాభిషేకం చేశారు. అతను ఋషులకు తెలియజేసిన విషయాలే యోగశాస్త్రమని యోగ యాజ్ఞవల్క్య మనీ ప్రసిద్ధికెక్కాయి. యాజ్ఞవల్క్యుడు భార్యలకు తత్వమునుపదేశించి సన్యసిం చాడు. ఆయన పేర ఒక స్మృతి ఉంది.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# జుట్టును నల్లగా మర్చే మెంతులు..!

మెంతులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహార పదార్థాల్లో చేర్చుకుంటే శరీరానికి కావలసిన పోషకాలు పుష్కలంగా అందుతాయి. మెంతుల్లో ఫైబర్, ప్రోటీన్స్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి.అధిక బరువుతో బాధపడేవారు తరచు మెంతులు తీసుకుంటే బరువు తగ్గుతారు. దాంతోపాటు జీర్ణ సంబంధమైన సమస్యలు కూడా తొలగిపోతాయి. మెంతులు ఆరోగ్యంతో పాటు జుట్టుకు కూడా చాలా మేలు చేస్తాయి. వీటిలో అనేక ఔషధ గుణాలు నిండివున్నాయి. ఇది మీ జుట్టును వేర్ల నుండి నల్లగా మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మెంతుల్లో ఐరన్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణను అందించి, నెరసిపోకుండా చేస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. మెంతుల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది తెల్ల జుట్టును నల్లగా మార్చడంలో సహాయపడుతుంది. మెంతులు నీళ్లలో నానబెట్టి తాగటం అలవాటుగా చేసుకుంటే క్రమంగా మీ తెల్లజుట్టు నల్లగా మారుతుంది. దీంతో సహజంగా తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవచ్చు. ఇందుకోసం రాత్రి పడుకునే ముందు ఒక చెంచా మెంతులు ఒక గ్లాసు నీటిలో నానబెట్టాలి. ఉదయం నిద్ర లేవగానే పళ్లు తోముకుని ఖాళీ కడుపుతో మెంతికూర నీరు తాగాలి. దీంతో జుట్టు నల్లగా మారుతుంది. కప్పు మెంతులు రాత్రివేళ నీటిలో నానబెట్టుకోవాలి. ఉదయాన్నే ఆ నీటిలో కొద్దిగా ఉప్పు, నిమ్మరసం, తేనె కలిపి తాగితే శరీరంలోని చెడు వ్యర్థ పదార్థాలన్నీ తొలగిపోతాయి. దాంతోపాటు ఆ రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. మెంతుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, పీచు పదార్థాలు జీర్ణవ్యవస్థ పనితీరుకు ఎంతగానో దోహదపడుతాయి. అలానే కడుపునొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.







# ఈ ఆకుల రసం

## రోజుకో స్పూను తాగితే చాలు..!

బొప్పాయి పండు తినడం వల్ల ఎన్ని లాభాలో..బొప్పాయి ఆకులతో కూడా అంతే ప్రయోజనం అంటున్నారు నిపుణులు. బొప్పాయి ఆకుల నిండా ఔషధ గుణాలే ఉన్నాయంటున్నారు నిపుణులు.అందుకే ఆయుర్వేద మందుల్లో దాన్ని వాడుతారు. ఈ బొప్పాయి ఆకుల రసాన్ని రోజుకో స్పూన్ చొప్పున తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటారని చెబుతున్నారు. బొప్పాయి ఆకుతో కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..బొప్పాయి ఆకులను జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి జ్యూస్ తాగడం వల్ల జ్వరాలు రాకుండా రక్షిస్తుంది. బొప్పాయి ఆకుల రసంలో విటమిన్లు ఎ, ఇ, సి, కె, బి లు అధికంగా ఉంటాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల జ్వరాలు రాకుండా రక్షిస్తుంది. కొంత మందికి తినే ఆహారం సరిగ్గా అరగదు. దీంతో కడుపు ఉబ్బరంగా ఉంటుంది. ఈ సమస్యకు బొప్పాయి రసం ఓ టేబుల్ స్పూన్ తాగితే సరిపోతుంది. పొట్టలో గ్యాస్, అల్సర్, నొప్పి వంటివి మటుమాయం అవుతాయి. మహిళల్లో రుతుక్రమ సమస్యల్ని సరిచెయ్యడంలో బొప్పాయి ఆకుల రసం బాగా ఉపయోగపడుతుంది. శరీరంలో హార్మోన్లను ఇది క్రమబద్ధీకరిస్తుంది. బొప్పాయి ఆకుల రసాన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. మలబద్ధకం సమస్యలతో బాధపడుతున్నవారు ఈ బొప్పాయి ఆకు జ్యూస్ తీసుకోవడం వల్ల సమస్య తగ్గుతుంది. బొప్పాయి ఆకుల రసం తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు తగ్గుతాయి. చుండ్రు, జుట్టు రాలిపోవడం, జుట్టులో దురద వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు బొప్పాయి ఆకుల రసాన్ని తలకు పట్టిస్తే ప్రయోజనం ఉంటుంది. జుట్టు తెల్లబడటం, సన్నగా అయిపోవడం వంటి సమస్యలకు కూడా ఇది బాగా పనిచేస్తుంది. జుట్టు మెరుస్తుంది కూడా... షాంపూ కండీషనర్‌లా ఇది పనిచేస్తుంది.

# కొర్రలతో కొండంత ఆరోగ్యం..!



చిరుధాన్యాలుగా పిలువబడే కొర్రలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కొర్రల్లో మాంసకృతులు, కాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, థ్కెమిన్, రైబోఫ్లేవిన్ తో పాటు అధిక మొత్తంలో పీచు పదార్థం కలిగి ఉంటుంది.వరి బియ్యం వండుకున్నట్లుగానే కొర్ర బియ్యాన్ని వండుకోవచ్చు. కొర్రలు తీపి, వగరు రుచిని కలిగి ఉంటాయి. కొర్రల్లో యాంటీ యాక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. చిన్నపిల్లలకు, గర్భిణిలకు మంచి ఆహారం. ఉదర సంబంధ వ్యాధులకు కొర్రలు తినడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. కడపునొప్పి, మూత్రంలో మంట, ఆకలి లేకపోవడం, అతిసారం వంటి సమస్యలకు కొర్రలతో చెక్ పెట్టొచ్చు. వీటిని నిత్యం తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని మందగించడానికి విటమిన్ బీ 1.. కొర్రల్లో అధికంగా ఉంటుంది. అలాగే, ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని కూడా పెంచుతాయి. నాడీవ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపే మోరెల్ విటమిన్ కొర్రల్లో లభిస్తుంది. మానసిక దృక్పథానికి మద్దతు ఇస్తుంది. బెల్స్ పాల్సీ, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి ఎంతగానో సహాయపడుతుంది. నాడీ వ్యవస్థ పనితీరు సజావుగా సాగడానికి వీటిలోని ప్రోటీన్ సహాయ పడుతుంది. కొర్రలను రెగ్యులర్‌గా తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా కాపాడుతుంది. అదేవిధంగా వీటిని నిత్యం తినేవారిలో కీళ్ల నొప్పులు, మతిమరుపు కనిపించవు. కొర్రల్లో మాంసకృత్తులు, ఐరన్ శాతం ఎక్కువుగా ఉండటం వలన రక్తహీనతను తగ్గిస్తుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం గా ఉండి జీర్ణశక్తిని పెంచుతాయి. రక్తాన్ని వృద్ధి చేస్తుంది. ముఖ్యంగా నడుముకు మంచి శక్తిని ఇస్తాయి.


# ఉద్యోగుల్లో పెరుగుతున్న వెన్నునొప్పి..

## సమస్యకు పరిష్కారం ఏంటి?



కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసే చాలా మందికి వెన్నునొప్పి సహజమే. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, డిజిటల్ రంగంలో పనిచేసే వారు కంప్యూటర్ ముందు కూర్చునే కాలం గడుపుతున్నారు. అందువల్ల వారిలో వెన్ను నొప్పి చాలా త్వరగా కనిపిస్తుంది. ఈ రకమైన వెన్నునొప్పికి పరిష్కారం ఏమిటి? పని మధ్యలో మన ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుసుకుందాం. చాలా సందర్భాలలో ఐటీ ఉద్యోగులకు వెన్నునొప్పి ఎక్కువగా ఉంటుంది. శారీరకంగా ఎలాంటి కదలికలు లేకపోవడంతో పాటు ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చోవడమే ఇందుకు కారణం. ఎక్కువ సేపు కదలకుండా కూర్చోవడం శారీరక, మానసిక ఆరోగ్యానికి మంచిది కాదు. దీని వల్ల వెన్ను ఎముక రోజురోజుకు కుదించబడుతుందని, వెన్నుపై ఒత్తిడి పెరుగుతుందని బెంగళూరులోని సీనియర్ కన్సల్టెంట్, న్యూరో సర్జన్ డాక్టర్ వాసవీ హాస్పిటల్ చెప్పారు. ఎక్కువసేపు కూర్చొని, భంగిమను మార్చకుండా పనిచేయడం వల్ల వెన్ను కండరం బలహీనపడడం వల్ల నొప్పి వస్తుంది. అయితే డిజిటల్ బేస్డ్ వర్క్ చేస్తున్నప్పుడు ఉద్యోగులు కంప్యూటర్ ముందు కూర్చుని పని చేయాల్సిన అవసరం ఉంది. అందువల్ల ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వెన్నునొప్పి రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులు చెబుతున్నారు. జీవనశైలి మార్పులు మంచి రోజువారీ కార్యకలాపాలను అనుసరించడం ద్వారా వెన్నునొప్పిని నివారించడంలో సహాయపడ తాయి. కంప్యూటర్ ముందు కూర్చున్నప్పుడు నిటారుగా కూర్చోవడానికి ప్రయత్నించండి. తరచుగా చిన్న వ్యాయామాలు చేయండి. నేలపై పాదాలతో సరి అయిన ఆఫీసు కుర్చీపై కూర్చోండి. పని మధ్య ప్రతి 30 నిమిషాలకు ఆగి, మీ చేతులను చాచి రెండు సార్లు నడవడం ప్రాక్టీస్ చేయండి. అప్పుడు శరీరం, మెడ, చేతులు, కాళ్ళకు అవసరమైన వ్యాయామం, శరీరం ఉత్సాహంగా ఉంటుంది. నిత్యం కుర్చీలో కూర్చోవడం వల్ల వెన్నునొప్పితో పాటు, పని ఒత్తిడి వల్ల కూడా ఉద్యోగులు తలనొప్పి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ తలనొప్పి సమస్య అనేక కారణాల వల్ల కనిపిస్తుంది. ఇవి ఒత్తిడి, కుర్చీపై కూర్చోవడం, సరిపడా నీళ్లు తాగకపోవడం, కంప్యూటర్ వైపు ఎక్కువ సమయం గడపడం వంటి కారణాల వల్ల వస్తాయి. ఈ ఆరోగ్య సమస్య ప్రాణాంతకం కానప్పటికీ, కాలక్రమేణా శరీర ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. తలకు ఇరువైపులా నొప్పి లేదా ఒత్తిడి, నుదుటిపైన బిగుతుగా ఉండటం, స్కాల్ప్, మెడ, భుజాల్లో కండరాలు పట్టేయడం, మానసిక ఒత్తిడి వంటివి తలనొప్పికి అత్యంత సాధారణ లక్షణాలని నిపుణులు వివరించారు. ఉద్యోగులలో తలనొప్పిని నివారించడానికి ఉద్యోగాల మధ్య తరచుగా విరామాలు అవసరం. పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి నీరు తాగండి, ధ్యానం చేయండి. కుర్చీపై మంచి భంగిమలో కూర్చోవడం వల్ల కండరాలు ఇబ్బంది పడకుండా ఉంటాయి. నొప్పిని తగ్గించడానికి నొప్పి నివారణ మందులు తీసుకోవడం ద్వారా కూడా తాత్కాలిక ఉపశమనం పొందవచ్చు. వాసవి ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్, న్యూరోసర్జన్ మాట్లాడుతూ తలనొప్పి తగ్గకపోతే పరిస్థితిని సీరియస్‌గా తీసుకుని వైద్యులను సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవాలని సూచించారు.

# టమాటాతో కలిగే నష్టాలు..?



టమాటాల్లో కాల్షియం ఆక్సలేట్ పుష్కలంగా ఉంటుంది. ఆహారంలో టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీ స్టోన్ సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికే కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు టమాటాలకు దూరంగా ఉండాలని ఆయుర్వేదం నిపుణులు సూచిస్తున్నారు.ఒక్కోసారి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది.టమాటాల్లో సోలనిన్ అనే ఆల్కలాయిడ్ ఉంటుంది. ఇది మీ కీళ్లలో వాపు, నొప్పిని కలిగిస్తుంది. టమాటాలు మన కణాలలో కాల్షియం ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. అయితే ఎక్కువగా తీసుకుంటే ఇది వాపుకు దారి తీస్తుంది. నిలబడటం, కూర్చోవడం, ఒక్కోసారి నడవడం కూడా కష్టంగా మారుతుంది.టమాటాలో హిస్టామిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలో అలర్జీల సమస్యలను కలిగిస్తుంది. టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గొంతులో చికాకు, తుమ్ములు, తామర, నాలుక, ముఖం, నోటి వాపు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. మీకు ఇప్పటికే ఈ సమస్యలన్నీ ఉంటే, మీ ఆహారంలో టమటాల వినియోగాన్ని తగ్గించడం మేలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.టమాటాల్లో ఆమ్ల స్వభావం ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. టమాటాలు అధికంగా తింటే గుండెల్లో మంట, అసిడిటీ, యాసిడ్ రిఫ్లక్స్, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అధిక అసిడిటీ సమస్య ఉన్నవారు టమాటాలు మితంగా తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చాలామందికి రక్తం త్వరగా గడ్డకట్టదు. దీనికోసం మందులు వాడుతుంటారు. టమాటాలు తినడం వల్ల రక్తం గడ్డకట్టేలా చేసే మందులకు హాని కలుగుతుంది. రక్తం పలుచగా ఉండేవాళ్లు టమాటాలకు దూరంగా ఉంటే మంచిదని చెబుతున్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


## నష్టాల్లో ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు..




గత వారం నష్టాలతో ముగిసిన సూచీలు ఈ వారాన్ని కూడా అదే ధోరణిలో ప్రారంభించాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ జీవన కాల కనిష్టానికి పడిపోవడం, విదేశీ మదుపర్లు చైనా వైపు నిధులు మళ్లిస్తుండడం వంటి కారణాలతో దేశీయ సూచీలకు నష్టాలు తప్పడం లేదు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు, ఈ వారంలో వెల్లడి కానున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కారణంగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం స్వల్ప నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు దిగజారి ప్రస్తుతం కోలుకుంటోంది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నష్టాల్లో కదలాడుతోంది. శుక్రవారం ముగింపు (79, 486)తో పోల్చుకుంటే దాదాపు 180 పాయింట్ల నష్టంతో 79, 298 వద్ద సోమవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింతగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో ఏకంగా 480 పాయింట్లు కోల్పోయి 79, 001 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 105 పాయింట్ల నష్టంతో 79, 451 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఒక దశలో 140 పాయింట్లకు పైగా పడిపోయింది. ప్రస్తుతం 9 పాయింట్ల స్వల్ప నష్టంతో 24, 138 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎమ్ఆర్ఎఫ్, బయోకాన్, ఇన్ఫోఎడ్జ్ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. ఆర్తి ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, కమిన్స్, దీపక్ నైట్రేట్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 419 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 4 పాయింట్ల స్వల్ప నష్టంలో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.38గా ఉంది.

## ఐదు సెషన్లలోనే రూ.20 వేల కోట్ల ఎఫ్‌పీఐల ఉపసంహరణ..!



దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు నిరాటంకంగా నిధుల ఉపసంహరణ కొనసాగుతున్నది. గత ఐదు సెషన్లలో సుమారు రూ.20 వేల కోట్ల విలువైన పెట్టుబడులను ఫారిన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఉపసంహరించారు.దేశీయ స్టాక్ విలువలు ఎక్కువగా ఉండటంతోపాటు చైనా షేర్లు ఆకర్షణీయంగా మారడం దీనికి కారణం. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఈ నెల 4-8 మధ్య ఎఫ్‌పీఐలు రూ.19,994 కోట్ల విలువైన నికర పెట్టుబడులు ఉపసంహరించారు. గత నెలలో 94,017 కోట్ల విలువైన వాటాలను విత్ డ్రా చేశారు. 2020 మార్చిలో ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.61,973 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు. సెప్టెంబర్ నెలలో విదేశీ ఇన్వెస్టర్లు తొమ్మిది నెలల గరిష్ట స్థాయిలో రూ.57,724 కోట్ల విలువైన వాటాలు కొనుగోలు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ %-% మే నెలల్లో రూ.34,252 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు ఎఫ్‌పీఐలు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ 2025 జనవరిలో బాధ్యతలు స్వీకరిస్తారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కార్పొరేట్ సంస్థల ఫలితాలు, రిటైల్ ఇన్వెస్టర్ల వ్యవహార శైలి తదితర అంశాలను బట్టి ఎఫ్‌పీఐలు ప్రభావితం అవుతాయి.

## అత్యధికంగా రిలయన్స్‌కు నష్టం..



గతవారం ట్రేడిరగ్ ముగిసిన తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టంతో టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,55,721.12 కోట్లు హరించుకు పోయింది. గతవారం మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయిన సంస్థల్లో రిలయన్స్ నిలిచింది. గత వారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 237.8 పాయింట్లు (0.29 శాతం) నష్టంతో ముగిసింది. రిలయన్స్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్డీఎఫ్సీ బ్యాంక్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ వృద్ధి చెందింది.రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.74,563.37 కోట్లు నష్టపోయి రూ.17,37,556.68 కోట్ల వద్ద స్థిర పడిరది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.26,274.75 కోట్లు కోల్పోయి రూ.8,94,024.60 కోట్ల వద్ద ముగిసింది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.22,254.79 కోట్లు కోల్పోయి రూ8,88,432.06 కోట్ల వద్ద నిలిచింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15,449.47 కోట్ల నష్టంతో రూ.5,98,213.49 కోట్లకు చేరుకున్నది. ఎల్ఐసీ ఎం-క్యాప్ రూ.9,930.25 కోట్ల పతనంతో రూ.5,78,579.16 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.7,248.49 కోట్లు పతనమై రూ.5,89,160.01 కోట్ల వద్ద స్థిర పడిరది. మరోవైపు టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.57,744.68 కోట్లు పుంజుకుని రూ.14,99,697.28 కోట్లకు పెరిగింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.28,838.95 కోట్లు వృద్ధి చెంది.. రూ.7,60,281.13 కోట్లకు చేరుకున్నది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.19,812.65 కోట్లు పెరిగి రూ.7,52,568.58 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.14,678.09 కోట్లు పెరిగి రూ.13,40,754.74 కోట్ల వద్ద నిలిచింది. గతవారం ట్రేడిరగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంకు, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్, ఎల్ఐసీ నిలిచాయి.

## మరోసారి తగ్గిన పసిడి వెండి రేట్లు



దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. ఇప్పటికే పసిడి రేట్లు నిదానంగా తగ్గుతుండటంతో కొనుగోలుదారులు నగల దుకాణాల వైపు చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే బంగారం, వెండి ధరలు సూచనప్రాయంగా తెలుపబడుతున్నవి. వీటిపై జీఎస్టీ, టీసీఎస్, ఇతర పన్నులు, సుంకాలు అదనంగా ఉండవచ్చు. కచ్చితమైన ధరల కోసం స్థానిక నగల దుకాణాల్లో సంప్రదించాల్సి ఉంటుంది. సోమవారంనాటి ధరలు చూస్తే.. తెలుగు రాష్ట్రాలోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం తులం (10 గ్రాములు) ధర రూ.550 తగ్గి రూ.72,200 లకు వచ్చింది. అలాగే 24 క్యారెట్ల బంగారం రూ.600 క్షీణించి రూ. 78,760 లకు తగ్గింది. బెంగళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలోనూ ఇదే స్థాయిలో ధరలు తగ్గాయి. మరోవైపు దేశ రాజధాని ఢల్లీలోనూ బంగారం ధరలు తగ్గుదలను నమోదు చేశాయి. 22 క్యారెట్ల బంగారం రూ.550 తగ్గి రూ.72,350 వద్దకు, 24 క్యారెట్ల బంగారం రూ.600 తగ్గి రూ.78,910 వద్దకు దిగొచ్చింది. దేశంలో వెండి ధరలు కూడా నేడు తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో కేజీ వెండిపై రూ.1000 తగ్గి రూ.1,02,000 వద్దకు చేరింది.



## మరింత ఘాటెక్కిన ఉల్లి..?

దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హెూల్‌సేల్ మార్కెట్లలో రూ.40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ.70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. దేశ రాజధాని ఢల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి. ఉల్లితో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇంట్లో వంట వండుకోలేని పరిస్థితి. చాలీచాలని జీతాలకు తోడు పెరుగుతున్న నిత్యావసర ధరలు మరింత భారంగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి ధర కూడా రెట్టింపు కావడంతో కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## స్విగ్గీ, జొమాటో దూకుడు..

### మరిన్ని కొత్త సేవల్లోకి ఫుడ్ ప్లాట్‌ఫామ్స్?




ఫుడ్ డెలివరీ యాప్స్ అయిన స్విగ్గీ, జొమాటో కొత్తతరహా సేవలందించడంపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. తొలుత ఫుడ్ డెలివరీ వరకు మాత్రమే పరిమితమైన ఈ రెండు కంపెనీలు.. తర్వాత క్విక్ కామర్స్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. తాజాగా మరిన్ని సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ఆలోచన చేస్తున్నట్లు 'ఎకనామిక్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది.ఇటీవల ఐపీఓకు వచ్చి సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న స్విగ్గీ... త్వరలో 'యెల్లో' పేరిట కొత్త సేవలను ప్రారంభించాలనుకుంటోందని తెలిసింది. లాయర్లు, థెరపిస్టులు, ఫిట్‌నెస్ ట్రైనర్లు, ఆస్ట్రాలజర్లు, డైటీషియన్లను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకొచ్చే ఆలోచన చేస్తోందని తెలిసింది. అయితే దీన్ని వేరే యాప్‌గా సేవలందించాలా? స్విగ్గీ యాప్‌లోనే అంతర్భాగంగా కొనసాగించాలా అన్నదానిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని తెలిసింది. దీంతోపాటు 'ప్రీమియం కస్టమర్ల కోసం 'రేర్' పేరిట ఫార్ములా 1 రేస్, మ్యూజిక్ కాన్సర్ట్, ఆర్ట్ ఎగ్జిబిషన్లకు ప్రవేశం కల్పించాలనుకుంటోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు జొమాటో కూడా వాట్సప్ ద్వారా ఫుడ్ ఆర్డర్ చేసుకొనే సదుపాయం తీసుకురావాలని అనుకుంటోందని తెలిసింది. ఫుడ్ ఆర్డర్ విషయంలో చాట్‌బాట్‌ల స్థానంలో మనుషులను వినియోగించాలన్నది జొమాటో ఆలోచన. దీంతో పాటు తన క్విక్ కామర్స్ వేదిక బ్లింకిట్ ద్వారా అర్బన్ కంపెనీ తరహాలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, కార్పెంటర్ సేవలను చేర్చేందుకూ మరో వేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫుడ్, క్విక్ కామర్స్‌తో పాటు పేటీఎం నుంచి టికెటింగ్ బిజినెస్ కొనుగోలు ద్వారా ఇప్పటికే పలురకాల సేవల్లోకి జొమాటో ఎంట్రీ ఇచ్చింది. తాజాగా జొమాటో ఫుడ్ రెస్క్యూ అనే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఎవరైనా వినియోగదారులు క్యాన్సిల్ చేసిన ఆర్డర్లను సమీపంలోని కస్టమర్లు డిస్కౌంట్‌కు కొనుగోలు చేసేందుకు ఈ ఫీచర్ అవకాశం కల్పిస్తుంది. జొమాటో సీఈఓ దీపిందర్ గోయెల్ ఈ విషయాన్ని వెల్లడిరచారు. దీనివల్ల తక్కువ ధరతోపాటు వాటిని నిమిషాల్లో అందుకోవచ్చని పేర్కొన్నారు. ఫుడ్ వేస్టేజీని తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సేవలను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో తన అభిప్రాయాలను పంచుకున్న వ్యక్తికి దీపిందర్ 'కలిసి పనిచేద్దామంటూ' ఆఫర్ కూడా ఇచ్చారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# గెలిచే మ్యాచ్‌లో ఓటమి..

## కెప్టెన్ సూర్య కుమార్ రియాక్షన్ ఇదే?

టీమిండియాకు అసలు ఏమైంది.. మొన్నటి వరకు మూడు ఫార్మాట్లలో కూడా అద్భుతమైన విజయాలు సాధించిన టీమిండియా.. ఇప్పుడు ఎందుకు తడబడుతుంది. మొన్నటికి మొన్న సొంత గడ్డపై న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్ అయింది టీమ్ ఇండియా.కనీసం ప్రస్తుతం సౌత్ ఆఫ్రికా తో జరుగుతున్న టి20 సిరీస్లో అయినా గెలిచి కాస్త అభిమానులకు ఉపశమనాన్ని కలిగిస్తుందని అందరూ అనుకున్నారు. అనుకున్నట్లుగానే మొదటి మ్యాచ్ లో ఘనవిజయాన్ని అందుకుంది టీమిండియా. కానీ రెండో మ్యాచ్లో ఏకంగా గెలవాల్సిన మ్యాచ్లో ఓడిపోయింది. 125 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకునే ప్రయత్నంలో డీల పడిపోయింది. దీంతో అభిమానులు అందరూ కూడా మరింత నిరాశ పడిపోయారు. టీమిండియాకు ఏమైంది అనే ప్రశ్న ప్రతిచోట కూడా వినిపిస్తుంది. అయితే ఇటీవల సౌత్ ఆఫ్రికా తో జరిగిన రెండవ టి20 మ్యాచ్ లో ఓటమిపై కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ స్పందించాడు. బ్యాటింగ్ వైఫల్యం వల్లే భారత జట్టు ఓడిపోయింది అంటూ చెప్పుకొచ్చాడు. బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారూ అంటూ ప్రశంసలు కురిపించాడు.మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అసాధారణ బౌలింగ్ తో జట్టును విజయ తీరాల వైపుకు నడిపించేందుకు ప్రయత్నించాడు. టీ20లలో 125, 140 స్కోర్లతో గెలవడం కష్టమే. కానీ మా బౌలర్ల పోరాట పటిమని చూసి గర్వపడుతున్నాం. 125 పరుగుల లో స్కోరింగ్ లక్ష్యాన్ని కాపాడుకునే క్రమంలో ఒకే బౌలర్ ఐదు వికెట్లు తీయడం నిజంగా గొప్ప విషయం. వరుణ్ చక్రవర్తి అది సాధించి చూపించాడు. ఈ మ్యాచ్ లో ఓడిపోయినప్పటికీ మరో రెండు మ్యాచ్లు ఉన్నాయి. వాటిని గెలిచే ప్రయత్నం చేస్తాం. అయితే ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 124 పరుగులు మాత్రమే చేసింది. హార్దిక్ పాండ్యా అక్షర్ పటేల్ పరవాలేదు అనిపించగా.. మిగతా అందరు బ్యాట్స్మెన్లు విఫలమయ్యారు. తర్వాత లక్ష్య చేదనలో కాస్త తడబడినట్లు కనిపించిన సౌత్ ఆఫ్రికా.. ఆ తర్వాత పుంజుకుని అద్భుత విజయం సాధించింది.

## అతడిని తీసుకోకపోతే ఘోర తప్పిదమే



దక్షిణాఫ్రికా – భారత్ నాలుగు టీ20ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు ముగిశాయి. ఇరు జట్లూ చెరో విజయంతో సమంగా నిలిచాయి. కేవలం రెండు మ్యాచుల్లోనే టీమ్‌ఇండియా బౌలర్ వరుణ్ చక్రవర్తి 8 వికెట్లు పడగొట్టి అద్భుతమనిపించాడు. దూకుడుగా ఆడే సఫారీ ఆటగాళ్లకు కళ్లెం వేసేందుకు ప్రయత్నించాడు. రెండో టీ20లో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇలాంటి క్రికెటర్‌కు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని మాజీ ఆటగాడు దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సిఉంది. అయితే, ఇటీవల వార్తలను బట్టి ఆ టోర్నీ రద్దయ్యే అవకాశాలూ ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ట్రోఫీ నిర్వహణ సాధ్యమైతే మాత్రం.. భారత జట్టులోకి వరుణ్ చక్రవర్తిని తీసుకోవాల్సిందేనని డీకే స్పష్టంచేశాడు. అలాంటి నిర్ణయం తీసుకోకపోతే అదే ఘోర తప్పిదంగా మారే అవకాశం ఉందన్నాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. అదేమీ మన చేతుల్లో లేదు. కానీ, జరిగితే మాత్రం భారత్ తప్పకుండా పాల్గొంటుంది. అప్పుడు వరుణ్ చక్రవర్తి వంటి మిస్టరీ స్పిన్నర్‌కు అవకాశం ఇవ్వాలి. లేకపోతే టీమ్‌ఇండియా, మేనేజ్‌మెంట్ చేసిన ఘోర తప్పిదం అదే అవుతుంది" అని డీకే పోస్టు పెట్టాడు. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఛాంపియన్స్ ట్రోఫీ అక్కడ జరిగితే జట్టును పంపేదే లేదని బీసీసీఐ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని పీసీబీకి ఐసీసీ కూడా వెల్లడిరచినట్లు వార్తలు వచ్చాయి. వన్డే ఫార్మాట్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముసాయిదా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి నుంచి మార్చి మధ్యలో టోర్నీ జరగాల్సి ఉంది.

## పాంటింగ్‌కు గంభీర్ కౌంటర్!



ఆస్ట్రేలియా పర్యటనకు దాదాపు పది రోజుల ముందే టీమ్‌ఇండియా బయల్దేరింది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గౌతమ్ గంభీర్ కీలక విషయాలను వెల్లడిరచాడు. ఆసీస్ చేతిలో ఓటమి తప్పదని.. సీనియర్లు రోహిత్, విరాట్ ఫామ్‌పై చేస్తున్న విమర్శలను గౌతమ్ కొట్టిపడేశాడు. కుర్రాళ్లకు ఎప్పుడూ తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశాడు. పెద్దగా ఫామ్‌లో లేని కేఎల్ రాహుల్ పైనా గంభీర్ స్పందించాడు. ఆస్ట్రేలియాతో సవాల్‌కు తాము సిద్ధమని వెల్లడిరచాడు. "ఆస్ట్రేలియాలో పరిస్థితులు చాలా కఠినం. భారత్‌తో పోలిస్తే చాలా విభిన్నం. అది సపోర్ట్ స్టాఫ్‌కైనా.. ప్లేయర్లకైనా ఒక్కటే. భారత జట్టు ఇప్పటికే చాలాసార్లు ఆసీస్‌లో పర్యటించిన అనుభవం ఉంది. అది తప్పకుండా ఉపయోగపడుతుంది. ఈ సిరీస్‌లో తొలి బంతి నుంచే దూకుడు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాం. సవాళ్లకు సిద్ధంగా ఉంటాం. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ తర్వాత రోహిత్, తన మధ్య దూరం పెరిగిందనే వార్తలూ వచ్చాయి. కివీస్‌తో అద్భుతంగా పోరాడాం. కానీ, లక్ కలిసిరాలేదు. రోహిత్‌తో నా అనుబంధం గొప్పగా ఉంది. ఆస్ట్రేలియాలో అనుభవమూ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే, కేఎల్ రాహుల్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గు చూపింది. టాప్, మిడిలార్డర్‌లో అతడు బ్యాటింగ్ చేయగలడు. వికెట్ కీపింగ్ చేసే సామర్థ్యమూ ఉంది. ఓపెనర్‌గానూ వస్తాడు. ఒకవేళ రోహిత్ అందుబాటులో లేకపోతే తొలి టెస్టులో కేఎల్‌నుఆడిరచే అవకాశమూ లేకపోలేదు. అయితే, ఇప్పుడే దాని గురించి చెప్పలేను. ఇటీవల కేఎల్ ఫామ్‌లో లేడనేది వాస్తవమే. ఒక్కసారి కుదురుకుంటే భారీ ఇన్నింగ్స్‌లు ఆడగలడు. ఇక రోహిత్, విరాట్ కోహ్లి ఫామ్ గురించి మాకేమీ ఆందోళన లేదు. భారత క్రికెట్‌తో పాంటింగ్‌కు ఏం పని? అతడు ఆస్ట్రేలియా జట్టు గురించి చూసుకుంటే బెటర్. రోహిత్–విరాట్ ద్వయం భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశారు.

## బిసిసిఐపై కేసు పెట్టబోతున్న పాక్..?




ఇండియా, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సాధారణ సమయాల్లో కూడా ఏకంగా యుద్ధ వాతావరణం నెలకొంటూ ఉంటుంది. యితే ఇలాంటి పరిస్థితుల్లో క్రీడల్లో కూడా కొనసాగుతూ ఉన్నాయి. ఏకంగా ఇండియా, పాకిస్తాన్ మధ్య క్రీడా సంబంధాలపై కూడా నిషేధం కొనసాగుతూ ఉంది అన్న విషయం తెలిసిందే. దీంతో ఇరుజట్ల మధ్య క్రికెట్ మ్యాచ్లు జరగడం అస్సలు చూడలేం. అయితే గత కొంతకాలం నుంచి ఐసీసీ టోర్నీలో పాకిస్తాన్ వేదికగా జరుగుతూ ఉండడంతో ఇక భారత జట్టు అక్కడికి వెళ్లేందుకు నిరాకరిస్తూ వస్తుంది. మొన్నటికి మొన్న ఆసియా కప్ నిర్వహణ సమయంలో కూడా తాము పాకిస్తాన్ వెళ్లే ప్రసక్తే లేదని.. కాదు కూడదు అంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని.. లేదంటే తటస్థ వేదికపై భారత్ ఆడే మ్యాచ్ లో నిర్వహించాలని ప్రతిపాదన పెట్టగా.. ఇందుకు ఎసిసి కూడా అంగీకరించి ఇక తటస్థ వేదికపై మ్యాచులు నిర్వహించింది. కాగా వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగబోతుంది. అయితే ఈ ఐసీసీ టోర్నీకి కూడా పాకిస్తాన్ వెళ్లేందుకు అటు బీసీసీఐ ఇప్పటికే నిరాకరించింది. తటస్థ వేదికపై మ్యాచులు నిర్వహిస్తేనే తాము ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొంటాము అంటూ తేల్చేసింది. అయితే ఇక ఈ విషయంపై పాకిస్తాన్క్రికెట్ బోర్డు ఆగ్రహంతో ఉంది. ఇలా పాకిస్తాన్లో ఛాంపియన్స్ ట్రోఫీకి వెళ్లేందుకు బీసీసీఐ నిరాకరించిన నేపథ్యంలో తమ మ్యాచ్లను దుబాయిలో ఆడేలా హైబ్రిడ్ షెడ్యూల్ ను పిసిబికి బీసీసీఐ ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీంతో ఆర్బిటేషన్ కోర్టును ఆశ్రయించాలని పాకిస్తాన్ నిర్ణయించుకుందట. తమ దేశంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలోని ఒక్క మ్యాచ్ ను కూడా ఇతర వేదికలకు తరలించే ప్రసక్తే లేదు అంటూ ఇప్పటికే పాకిస్తాన్క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహసిన్ నక్వి తేల్చి చెప్పారు. ఏం జరగబోతుందో చూడాలి మరి.

## టీమిండియాతో సిరీస్‌కి ముందు..
## ఆస్ట్రేలియా చెత్త రికార్డు?




టీమిండియా మరికొన్ని రోజుల్లో ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడబోతుంది. వరల్డ్ లోనే బెస్ట్ టీమ్స్ గా కొనసాగుతున్న ఆస్ట్రేలియా, టీం ఇండియా మధ్య పోరు చూడటానికి క్రికెట్ ప్రపంచం మొత్తం సిద్ధమైంది.అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అటు టీమిండియా ఇటు ఆస్ట్రేలియా జట్లు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈ సిరీస్లో ఇరు జట్ల ప్రదర్శన ఎలా ఉంటుంది అనే విషయంపై ఇప్పటికే ఎంతోమంది క్రికెట్ విశ్లేషకులు రివ్యూలు ఇచ్చేస్తున్నారు. కాగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీం ఇండియాకు ఒక చేదు అనుభవం ఎదురయింది అన్న విషయం తెలిసిందే. సొంత గడ్డపై ఏకంగా న్యూజిలాండ్ చేతిలో టెస్టు సిరీస్లో క్లీన్స్వీప్ అయింది టీమ్ ఇండియా. కొన్ని ఏళ్ల తర్వాత ఇలాంటి చెత్త రికార్డును మూటగట్టుకుంది అన్న విషయం తెలిసిందే. దీంతో ఇలాంటి చెత్త ప్రదర్శన చేసిన టీమ్ ఇండియా బోర్డర్ గవాస్కర్ ట్రోపీలో ఎలా రాణిస్తుందో అనే విషయంపై కూడా అనుమానాలు నెలకొన్నాయి. అయితే ఇక ఇప్పుడు టీమిండియా లాగానే ఆస్ట్రేలియా కూడా ప్రతిష్టాత్మకమైన టెస్టు సిరీస్ కి ముందు ఒక చెత్త రికార్డును నమోదు చేసింది. పాకిస్తాన్తో జరుగుతున్న 3 వన్డేలా సిరీస్ లో ఆస్ట్రేలియా చెత్త రికార్డు మూటగటుకుంది. ఈ సిరీస్లో ఆస్ట్రేలియా నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా అర్థ సెంచరీ చేయలేకపోయారు. 53 ఏళ్ల వన్డే చరిత్రలో ఆస్ట్రేలియ ప్లేయర్లు ఇలాంటి పేలవ ప్రదర్శన చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఆస్ట్రేలియా బ్యాట్స్మెన్లు ఘోరంగా విఫలమవడంతో.. ఇక చివరికి సిరీస్ కోల్పోయే ప్రమాదంలో పడిపోయింది. ఇలా మొన్న టీమిండియా.. ఇక ఇప్పుడు ఆస్ట్రేలియా ప్రత్యర్థుల చేతుల్లో చావు దెబ్బతిని బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. మరి ఇరు జట్లలో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.



## మలేసియాతో భారత్ తొలి పోరు

రాజ్‌గిర్: భారత మహిళల హాకీ జట్టుకు సవాల్! ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బరిలో దిగుతున్న సలీమా బృందం.. సోమవారం తొలి మ్యాచ్‌లో మలేసియాతో తలపడనుంది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైన భారత్..ఈ ఏడాది హాకీ ప్రొ లీగ్‌లో 16 మ్యాచ్‌ల్లో 13 ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీతోనైనా విజయబాట పట్టాలని సంకల్పంతో ఉంది. కానీ ప్రస్తుతం ఉన్న ఫామ్‌లో ఆసియా టైటిల్ నిలబెట్టుకోవడం భారత జట్టుకు పెద్ద పరీక్షే. ఒలింపిక్ రజత పతక విజేత చైనా, జపాన్, కొరియా, మలేసియా, థాయ్‌లాండ్ లాంటి బలమైన జట్లు ఈ టోర్నీ బరిలో ఉన్నాయి. 2016లో తొలిసారి ఆసియా టైటిల్ సాధించిన భారత్.. చాలా ఏళ్ల విరామం తర్వాత 2023లో మళ్లీ ట్రోఫీ నెగ్గింది. "పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించకపోవడం తీవ్ర నిరాశను కలిగించింది. ఈ విషయాన్ని మరిచిపోయి ముందుకెళ్లడం ముఖ్యం. మళ్లీ మొదటి నుంచి మొదలుపెట్టాలి. ఫిట్‌నెస్ విషయంలో మెరుగుపడాలి" అని కెప్టెన్ సలీమా టెట్ చెప్పింది.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
Movie Time మూవీ టైమ్



## ప్లీజ్ నన్ను అలా పిలవకండి : కమల్



భారతీయ సినిమా చరిత్ర ఉన్నంత కాలం గర్వించదగ్గ కళాకారు డు 'కమల్ హాసన్'. సినిమా అనేది సాహిత్యం అయితే ఆయనను చరిత్ర స్టార్‌గానో, హీరోగానో కాదు గొప్ప కళాకారుడిగా గుర్తించుకుంటుంది. కేవలం వర్సటైల్ యాక్టింగ్‌తోనే కాకుండా సినీ రంగంలో అనేక ప్రయోగాలతో రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన స్థానం ఎవరెస్ట్. ఇటీవల 'కమల్ హాసన్' 70 ఏళ్ళలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన తన జీవితంలో ఒక ఆసక్తికర నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని పాటిం చాలని తన అభిమానులని, ఆరాధకులని, మీడియాని అందరిని ఉద్దేశించి ఒక బహిరంగ విన్నపం చేశారు. ఆ విన్నపం ఏం టంటే.. కమల్ అభిమానులు ఆయనని ప్రేమగా "ఉలగనా యగన్" అని పిలుస్తారు. దాని అర్థం యూనివర్సల్ స్టార్. తెలుగు లోనూ 'విశ్వనాయకుడు', 'లోకనాయకుడు' టైటిల్స్‌తో ఆయనని సంబోధిస్తారు. అయితే అలా పిలవడం కమల్‌కి ఇష్టం లేదని తెలిపారు.

## డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై కేసు



ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. 'వ్యూహం' సినిమా సమయంలో చంద్రబాబు, లోకేశ్, బ్రాహ్మణిని కించపరిచేలా పోస్టు పెట్టారని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం ఫిర్యాదు చేశారు. దీంతో మద్దిపాడులో ఐటీ చట్టం కింద రాంగోపాల్ వర్మపై కేసు నమోదు చేశారు. కాగా చంద్రబాబు, పవన్, లోకేశ్ పై అనుచిత పోస్టులు పెట్టిన పలువురు వైసీపీ కార్యకర్తలను ఇప్పటికే అరెస్టులు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే.



## ఆ రెండు సినిమాల మధ్య పోటీ

రామ్ చరణ్ గేమ్ ంజర్ టీజర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గేమ్ చేంజర్ టీజర్‌ను ఫ్యాన్స్, యాంటీ ఫ్యాన్స్ అందరూ కూడా పోస్ట్ మార్టం చేసేసి.. చిన్న చిన్న డీటైలింగ్స్‌ను పట్టుకుని స్టోరీలను అల్లేస్తున్నారు. ఇక ట్రోలింగ్ బ్యాచ్ అయితే రెడీగానే ఉంటుందన్న సంగతి తెలిసిందే. చాలా రోజులకు ఓ కలర్ ఫుల్, గ్రాండియర్ సినిమాను చూడబోతోన్నట్టుగా అనిపిస్తోందని శంకర్ ఫ్యాన్స్ అయితే సంబరంగానే ఉన్నారు. ఇది ప్యూర్ శంకర్ మార్క్ చూపించే సినిమాగా రాబోతోందని టీజర్ చూస్తే తెలుస్తోంది. రామ్ చరణ్ గేమ్ చేంజర్ టీజర్ థీమ్‌ను సాయంత్రం (04:05) విడుదల చేస్తారట. అదే టైంకి పుష్ప 2 నుంచి అదిరిపోయే, అందరూ ఎదురుచూసే అప్డేట్ ఇస్తామని మైత్రీ ప్రకటించింది. ఇలా ఒకే టైంకి అటు గేమ్ చేంజర్, ఇటు పుష్ప 2 అప్డేట్లు రాబోతోన్నాయి. మరి ఈ అప్డేట్లతో సోషల్ మీడియా మొత్తం ఈ రెండు హ్యాష్ ట్యాగ్‌లే కనిపిస్తుంటాయి. అసలే ఇప్పటికే గేమ్ చేంజర్ టీజర్ రికార్డులు అంటూ మెగా ఫ్యాన్స్.. దేవర టీజర్, పుష్ప టీజర్‌ల రికార్డులను తెరపైకి తీసుకు వస్తున్నారు. సోషల్ మీడియాలో ఫ్యాన్ వార్‌లు ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. బన్నీ వర్సెస్ మెగా ఫ్యాన్స్ అన్నట్టుగా ఈ తరుణంలోనే మట్కా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో వరుణ్ తేజ్ మాటలతో అగ్గి రాజేశాడు. ఎక్కడి నుంచి వచ్చామో.. ఎలా వచ్చామో అన్నది మర్చిపోతే.. అసలు సాధించిన సక్సెస్ వృథా అని అన్నాడు. ఈ మాటలు బన్నీకి కౌంటర్ అని మెగా ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. దీంతో మరోసారి అల్లు వర్సెస్ మెగా అన్నట్టుగా నెట్టింట్లో వార్ మొదలైంది. ఇలా ఫ్యాన్ వార్ ఉన్న టైంలోనే మైత్రీ నుంచి పుష్ప ట్రైలర్ అప్డేట్, గేమ్ చేంజర్ నుంచి టీజర్ థీమ్ రాబోతోంది. ఈ రెండు సినిమాల ఫలితాల తరువాత ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. అసలే ఈ రెండు పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే.

## ఆలియాభట్‌తో నాగ్ అశ్విన్ బిగ్ ప్రాజెక్టు

యువ దర్శకుడు నాగ్ అశ్విన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దిగ్గజ దర్శకుడు శేఖర్ కమ్ముల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించి తొలి సినిమా ఎవడే సుబ్రమణ్యం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. నాని హీరోగా వచ్చిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రం అనంతరం కీర్తి సురేష్‌తో ఏకంగా మహానటి అంటూ సూపర్ హిట్ అందుకున్నాడు నాగ్. తర్వాత ప్రభాస్‌తో ఏకంగా కల్కి సినిమా తీసి బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా రూ.1200 కోట్ల వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రస్తుతం బిజీగా ఉండడం. కల్కి 2 పనులు ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో వేరే ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో పడ్డాడు నాగ్ అశ్విన్. నాగ్ ప్రస్తుతం ఒక లేడి ఓరియెంటెడ్ పాన్ ఇండియా స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఫిమేల్ లీడ్ రోల్‌లో బాలీవుడ్ నుంచి అలియా భట్‌ని నాగ్ తీసుకుబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అలియా భట్ ఫిమేల్ లీడ్ రోల్‌లో చేసిన హైవే, గంగుబాయి కతియావాడి, డియర్ జిందగి, జిగ్రా, రాజీ చిత్రాలు హిట్ అవ్వడంతో అలియానే ఈ పాత్రకు సెట్ అవ్వుతుందని నాగ్ అశ్విన్ భావిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించబోతున్నట్లు టాక్.



## నిజజీవితంలో తల్లి కావాలని ఉంది : సమంత

దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత సమంత తెరపై కనిపించింది. అది వెండి తెర మీదు కాదు బుల్లితెరపై. 'సిటడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో ఇటీవల ప్రేక్షకులను పలకరించింది సామ్. ఎంతోకాలంగా వెయిట్ చేస్తున్న ఈ సిరీస్ ఈ నెల ఏడో తేది నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. సిరీస్ సాధించిన సక్సెస్ పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఇదే వేదికపై ఆమె పలు అంశాల గురించి మాట్లాడారు. ఇక నాగ చైతన్యతో డైవర్స్ అయినా తర్వాత తన మాతృత్వం గురించి = మాట్లాడారు సమంత. ఇంతకీ ఆమె ఏమన్నారంటే.. ఇటీవల సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' సిరీస్ ప్రేక్షకులని ఆకట్టుకుంది. ఈ సిరీస్ లో ఆమె కశ్వీ మజ్ముందర్ తల్లిగా యాక్ట్ చేసింది. ఆ అమ్మాయి తెలివైందని, అద్భుతంగా హావభావాలు పలికించిందని కొనియాడారు సామ్. అయితే తనకు నిజజీవితంలో తల్లి కావాలనే కలలు ఉన్నాయి అని సామ్ తెలిపింది. ఆమె అమ్మగా ఉండటానికి ఇష్టపడతానని చెప్పారు. కానీ.. దీనికి ఆలస్యమైందని నేను అనుకోవట్లేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం తాను జీవితంలో చాలా సంతోషంగా ఉన్నానని ఆమె పేర్కొంది. ఇక 'సిటడెల్: హనీ బన్నీ' కథ విషయానికొస్తే.. హనీ (సమంత)) నైనిటాల్‌లోని ఓ కాఫీ షాప్‌లో వర్క్ చేస్తుంటుంది. ఆమెకు నదియా అనే ఐదేళ్ల కూతురు ఉంటుంది. కెఫే కోసం సరకులు తీసుకురావడానికి మార్కెట్‌కు వెళ్లిన హనీని ఓ వ్యక్తి ఫాలో అవుతుంటాడు. అది గమనించి అక్కడి నుంచి తప్పించుకునే క్రమంలో హనీ దొరికిపోతుంది. ఏదోలా అక్కడి నుంచి తప్పించుకునితన కుమార్తెను తీసుకుని వేరే ఊరికి వెళ్లిపోతుంది. హనీ ఉన్న ప్రదేశం తెలుసుకుని కొందరు వ్యక్తులు అక్కడికి కూడా వస్తారు. మరోవైపు చనిపోయిందనుకున్న తన భార్య హనీ బతికే ఉందన్న విషయం విదేశాల్లో ఉన్న బన్నీ (వరుణ్ ధావన్)కి తెలుస్తుంది. దాంతో ఆమెను వెతుక్కుంటూ ఇండియాకు పయనమవుతాడు. అసలు హనీ వెంట పడుతున్న ఆ వ్యక్తులు ఎవరు? ఆమె గతం ఏంటి? భార్యను వెతుక్కుంటూ వచ్చిన బన్నీకి ఎలాంటి పరిస్థితులు ఎదు-రయ్యాయి? చివరకు హనీని, తన బిడ్డ నదియాను బన్నీ కలిశాడా? ప్రైవేటు సీక్రెట్ ఏజెన్సీ నాయకుడు గురు (కేకే మేనన్) ఒకవైపు, 'సిటడెల్' టీమ్ మరోవైపు వెతుకుతున్న అర్మార్డ్ అనే వస్తువు ఏంటి? చివరకు అది ఎవరి వశమైంది అన్నది ఇతివృత్తం. సిటాడెల్ సిరీస్ ఆరు ఎపిసోడ్స్‌గా స్ట్రీమింగ్ అవుతోంది.